**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

సంపుటి: 03 | సంచిక : 46 | ఆదివారం, సెప్టెంబరు 15, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2




## లోక్‌సభలో విద్వేషం పంచే, పెంచేవాళ్లే ఎక్కువ

పేదల గొంతుకను వినిపించేవాళ్లు తక్కువ

రానున్న పదేళ్లు ప్రజల కోసమే పనిచేస్తాం..

దేశాన్ని కాపాడేవారే ఎన్నికల్లో గెలవాలి

కాంగ్రెసకు వ్యతిరేకంగా ఒవైసీ మాట్లాడితే శత్రువుగా చూడలేం:సీఎం

'ప్రాఫెట్ ఆఫ్ ది వరల్డ్' పుస్తకావిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 14 : లోక్‌సభలో ప్రజల గొంతుకను వినిపించేవాళ్లు తక్కువగా ఉన్నారని, విద్వేషం పెంచి, పంచేవాళ్లు ఎక్కువగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల తరపున మాట్లాడేందుకు గతంలో జైపాల్‌రెడ్డి వంటి గొప్ప నేతలు ఉండేవారని.. ఇవాళ.. కార్పొరేట్, వ్యాపార దృక్పథం ఉన్నవారు రాజకీయాల్లోకొస్తున్నారన్నారని... అలాంటివారి వారుంటే వారి వ్యాపారం పెరుగుతుంది తప్ప.. పేద వర్గాల గొంతుకగా వాళ్లు పనిచేయలేరని' ఆక్షేపించారు. దేశాన్ని కాపాడేవారే ఎన్నికల్లో గెలవాలన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఇస్లామిక్ సైన్స్ పరిశోధన సంస్థకు చెందిన 'అల్ మహదుల్ ఆలీ అల్ ఇస్లామీ' ఆధ్వర్యంలో 'ప్రాఫెట్ ఫర్ ది వరల్డ్' పుస్తకావిష్కరణకు రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పుస్కకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. లోక్‌సభలో ముస్లింలు, దళితులు, ఆదివాసీల గురించి అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతుంటే సంతోషంగా అనిపించేదని.. ఒక్కోసారి కాంగ్రెసకు వ్యతిరేకంగా మాట్లాడినా సంతోషం కలిగేదని, బాధ మాత్రం పడలేదని, తమకు వ్యతిరేకంగా చెబితే శత్రువులుగా చూడబోమన్నారు. రాష్ట్రం నుంచి లోక్‌సభకు 17 మంది ప్రాతినిధ్యం వహిస్తుండగా వారిలో పేదల గురించి మాట్లాడేవారిలో అసదుద్దీన్ ఒవైసీ కూడా ఒకరని.. ఆయన తమవెంట ఉన్నారా? లేదా? అనేది తాము చూసుకోబోం అని.. హైదరాబాద్‌లో ఉన్న 4 కోట్ల ప్రజల అభివృద్ధి కోసం కృషిచేస్తామన్నారు. అందుకు విరుద్ధంగా ఉంటే హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతింటుందన్నారు. మహమ్మద్ ప్రవక్త దారిలో నడిచి దేశాన్ని కాపాడుకోవాలని.. ఆ దారిలో నడిస్తే రానున్న కాలంలో మంచిరోజులొస్తాయన్నారు. మహమ్మద్ ప్రవక్త చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్యంతో ముందుకు నడవాలన్నారు. హైదరాబాద్ నుంచే ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఉండటం సంతోషం కలిగించిందన్నారు. ఎన్నికల్లో గెలవడానికే విద్వేషాన్ని పెంచడంలో తప్పులేదని.. అయితే. గెలిచిన తర్వాత ప్రజల మధ్య చిచ్చు పెట్టి, అంతరాలు పెంచేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండేసి సార్లు చంద్రబాబును, వైఎసను.. తెలంగాణ ఏర్పడ్డాకా రెండుసార్లు కేసీఆర్‌ను గెలిపించారని... రానున్న పదేళ్లలో తాము కూడా పేదవర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తామని ప్రకటించారు. ఈసా-మూసీ నదులు దెబ్బతిని... మురుగు అంతా మూసీలో కలుస్తోందని... అందుకే మూసీ ప్రక్షాళన, పునరుజ్జీవన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంబడి నివాసం ఉంటున్న పేద ప్రజల లెక్కలు తీస్తున్నామని.. వీరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు. భగవద్గీత, బైబిల్, ఖురాన్ చెప్పేదొక్కటేనని.. అందరం కలిసికట్లుగా

(మిగతా 2వ పేజీలో)

## ఎమ్మెల్యేలు బజారునపడి తన్నుకోవడం బాధేసింది

ఆ పార్టీ కుట్రలను ప్రజలు మరిచిపోలే: భట్టి

అరికెపూడి గాంధీ ఏ పార్టీ ఎమ్మెల్యేనో.. ఇటీవల అసెంబ్లీలో సభాపతి చెప్పారు

గతంలో నన్ను సీఎల్పీ నేతగా లేకుండా చేశారు

పీఏసీ చైర్మన్ పదవి కూడా నాకు ఇవ్వలేదు

ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది బీఆర్ఎస్సే: భట్టి



2లో



## చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం

గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే ఇంటిపై దాడులా?: కేటీఆర్

ఫిరాయింపులపై కోర్టు తీర్పు వచ్చిన రోజే అరికెపూడికి పీఏసీ పదవి ఎలా ఇచ్చారు?

అరికెపూడి ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలని డిమాండ్

గచ్చిబౌలి (హైదరాబాద్): చేతకాని ముఖ్యమంత్రి ఉండటం వల్ల రాష్ట్రానికి దౌర్భాగ్యం దాపురించిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు మండిపడ్డారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎమ్మెల్యే ఇంటిపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యేపై సీఎం రేవంతే గూండాలను దాడికి పురిగొల్పారని ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో

(మిగతా 2వ పేజీలో)



## అంతిమ ఘడియల్లో కశ్మీర్ ఉగ్రవాదం

వారసత్వ రాజకీయాలు సుందర కశ్మీర్‌ను దెబ్బతీశాయి

ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తాం

మేమొచ్చాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపాం

అభివృద్ధికి పాటుపడిన యువతకు నా సెల్యూట్

కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

జమ్మూ, సెప్టెంబరు 14: కలయా? నిజమా? అన్నంతగా జమ్మూకశ్మీర్‌లో పదేళ్లలో అద్భుత ప్రగతిని సాధించామని.. దీంతో ఈ ప్రాంతంలో ఉగ్రవాదం అంతిమ ఘడియల్లో ఉందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గతంలో సైన్యం, పోలీసులపైకి విసిరిన రాళ్లు ఇప్పుడు నయా కశ్మీర్ నిర్మాణంలో పునాదిరాళ్లుగా మారాయని పేర్కొన్నారు. దీని వెనుక ఉన్నది తాను కాదని, కశ్మీర్ ప్రజలేనని కొనియాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస-ఎన్సీ-పీడీపీ, కశ్మీర్ యువతకు మధ్య పోరాటమని.. ఓవైపు

(మిగతా 2వ పేజీలో)



## ఎన్నో ఎయిర్‌పోర్టులు ఉన్నా గన్నవరం ఎయిర్పోర్ట్‌పైనే దృష్టి

విజయవాడ, సెప్టెంబర్ 14: విజయవాడ ఎయిర్ పోర్ట్‌లో కొత్త రోడు ప్రారంభించడం జరిగిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... మైసూర్ ఎంపీ యువరాజ్ ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో చాలా ఎయిర్‌పోర్టులు ఉన్నా కానీ గన్నవరం ఎయిర్పోర్ట్‌పై దృష్టి పెట్టినట్లు

(మిగతా 2వ పేజీలో)

# అల్విదా కామ్రేడ్!

ముగిసిన ఏచూరి అంతిమయాత్ర

ఎయిమ్స్‌కు భౌతికకాయం అప్పగింత

సోనియా, పవార్, అఖిలేశ్ నివాళులు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 : వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అంతిమయాత్ర ముగిసింది. వామపక్షాల అగ్రనేతలు, నాయకులు, వేలాది కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొని, అణగారినవర్గాల కోసం జీవితాంతం పోరాడిన ఎర్రసూరీడు ఏచూరికి చివరి వీడ్కోలు పలికారు. శనివారం మధ్యాహ్నం పార్టీ ప్రధాన కార్యాలయం ఏకే గోపాలన్ భవన్ నుంచి ఏచూరిరాజకీయ ప్రస్థానం ప్రారంభించిన 14-అశోకారోడ్(సీపీఎం మాజీ కేంద్రకార్యాలయం) వరకు జరిగిన అంతిమయాత్ర.. అక్కడి నుంచి ఎయిమ్స్ వరకు కొనసాగింది. ఏచూరి భౌతికకాయాన్ని వైద్య బోధన, పరిశోధనల కోసం ఎయిమ్స్ అధికారులకు అప్పగించారు. సహచర కామ్రేడ్‌కు అంతిమ వీడ్కోలు పలుకుతూ సీపీఐ ప్రధాన కార్యదర్శి

(మిగతా 2వ పేజీలో)



## సాక్ష్యాధారాల ధ్వంసంపై ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ అరెస్టు

కోల్‌కతా మెడికో హత్యాచారం కేసులో అదుపులోకి తీసుకున్న సీబీఐ

విచారణను తప్పుదోవ పట్టించినందుకు కూడా అభియోగాలు నమోదు

2లో

వీటితోపాటు ఎఫ్ఐఆర్ ఆలస్యంపైనా తలా ఠాణా ఎస్‌హెచ్‌వో అరెస్టు

బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో ముందుకుసాగని మెడికోల చర్చలు

ప్రత్యక్ష ప్రసారానికి పట్టుబట్టిన వైద్యులు.. ఒప్పుకోని ముఖ్యమంత్రి

# చేతకాని సీఎం వల్లే దౌర్భాగ్యం

మాట్లాడారు. "సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తూ, రాజ్యాంగ విలువలకు, అసెంబ్లీ సాంప్రదాయాలు, పార్లమెంటరీ పద్ధతులకు తిలోదకాలు ఇస్తూ.. ఫిరాయింపులపై కోర్టు తీర్పు వచ్చిన రోజే స్పీకర్ కార్యాలయం అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమించడం ఏమిటి? ఇది సాంప్రదాయాలకు విరుద్ధం కాదా? కోర్టు తీర్పుతో ఫిరాయింపు ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దయ్యే పరిస్థితి ఉండటంతోనే ఇలా చేస్తున్నారు. అసలు ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నారో స్పష్టం చేయాలి. కాంగ్రెస్ విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరుతున్నానని ప్రకటించిన అరికెపూడి గాంధీ.. పీఏసీ చైర్మన్‌గా నియామకం కాగానే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఈ తీరును ప్రశ్నిస్తూ.. ఏ పార్టీలో ఉన్నావని మా వాళ్లు ప్రశ్నించడం తప్పా?"అని ప్రశ్నించారు.

**ఇలాంటి గూండాగిరీ ఎన్నడూ లేదు**

"ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ భారీగా గూండాలను వెంటేసుకుని.. డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, పోలీసుల ఎస్కార్టులో భారీ కాన్వాయ్‌గా రావడం.. గేటెడ్ కమ్యూనిటీలో దౌర్జన్యం చేయడం ఏమిటి? పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు ఒక్కటైనా చోటు చేసుకున్నాయా?.."అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే దాడికి గూండాలను ఉసిగొల్పిన దౌర్భాగ్యపు, చరిత్ర హీనమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉన్నవారంతా తమ వాళ్లేనని.. గత పదేళ్లలో ఒక్క ప్రాంతీయ విద్వేష ఘటన జరగలేదని గుర్తు చేశారు.

**నీలాంటోళ్లను చాలామందిని చూశాం**

రాష్ట్రంలో నెలలో 28 హత్యలు జరిగినట్టు పత్రికల్లో వచ్చిందని.. రాష్ట్రానికి ఏమయిందనే ఆందోళన వ్యక్తమవుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో హోంమంత్రి ఎవరో తెలియదని, సీఎం 22 సార్లు ఢిల్లీకి వెళ్లినా చేసిందేమీ లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ.. "చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి వంటి చాలా మంది పెద్ద నాయకులను చూశాం. వారి కంటే చాలా చిన్నోడివి. నీలాంటి బుల్లబ్బాయ్, చిట్టి నాయుళ్లను చాలా మందిని చూశాం.."అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.



**త్వరలో 'పాలమూరు' సందర్శన**

సాక్షి, నాగర్‌కర్నూల్: మేడిగడ్డ తరహాలో త్వరలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును బీఆర్ఎస్ బృందం సందర్శిస్తుందని కేటీఆర్ తెలిపారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినే నేపథ్యంలో.. కేటీఆర్ శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం ఆవంచలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్వగ్రామం నేరళ్లపల్లిలో మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు 90 శాతం పూర్తయిందని, ఇంకా పది శాతం పనులే మిగిలి ఉన్నాయని కేటీఆర్ చెప్పారు. రూ.5 వేల ఖర్చుతో ప్రాజెక్ట్ తుదిదశకు చేరుకుంటుందని.. కానీ సీఎం రేవంత్ తొమ్మిది నెలలుగా పాలమూరు ప్రాజెక్ట్‌ను పట్టించుకోవడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే తొక్కిపెడుతున్నారని ఆరోపించారు.

# ఎన్నో ఎయిర్‌పోర్టులు ఉన్నా గన్నవరం ఎయిర్పోర్ట్‌పైనే దృష్టి



తెలిపారు. అమరావతి ఉన్న ఏరియాలో ఎయిర్‌పోర్టు అభివృద్ధి ఉండాలన్నారు. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే అనిస్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి కొత్త సర్వీసులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. విజయవాడ నుంచి ఇంటర్నేషనల్ కనెక్షన్ పెంచడానికి ఆలోచిస్తున్నామన్నారు. కూటమీ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత లక్ష ప్యాసింజర్లు పెంచడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న అందరూ ఆంధ్ర వైపు చూసే విధంగా ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఎయిర్ పోర్ట్‌ను కేంద్రంగా వాడుకునే విధంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. 157 ఎయిర్‌పోర్టులు కట్టిన ఘనత నరేంద్ర మోడీ దే అని కొనియాడారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భారతదేశంలో ఉన్న యువతరంపై మోడీ చాలా నమ్మకం పెట్టుకున్నారన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని మోడీ పిలుపునిచ్చారన్నారు. కొత్త టెర్మినార్ భవనం గత ప్రభుత్వంలో ఆలస్యంగా నడిచిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త టెర్మినల్ భవనం పనులు వేగంగా జరగాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సర్వీసులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుతున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

**30ఏళ్ల వయసులోనే...**

విజయవాడ ఎయిర్పోర్ట్ నుంచి పలు ప్రదేశాలకు నాలుగు విమానాలు ప్రారంభించామని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఎర్రంనాయుడు గురించి తెలియని వ్యక్తులు లేరన్నారు.30 సంవత్సరాల వయసులోనే క్యాబినెట్ మినిస్టర్ అయిన వ్యక్తి రామ్మోహన్ నాయుడన్నారు. ఎయిర్‌పోర్టు టెర్మినల్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరుతున్నానన్నారు.

**అది చంద్రబాబు ఘనత: కొల్లు రవీంద్ర**

ఒకప్పుడు రేకుల షెడ్‌లో మాట్లాడుకునే వాళ్ళని.... చంద్రబాబు నాయుడు, అశోక్ గజపతి రాజు వచ్చిన తర్వాత ఎయిర్‌పోర్టు అభివృద్ధి జరిగిందన్నారు. ఎయిర్ పోర్ట్ రన్వే పెంచడానికి రైతులను ఒప్పించిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో సర్వీసులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు 150 సర్వీస్‌లు నడుస్తున్నాయి అంటే అది చంద్రబాబు ఘనత అని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో రోడ్డు వెంట ఉన్న మొక్కలు వాడిపోయిన పరిస్థితి అని... ఇప్పుడు మొక్కలకు పూర్వ వైభోగం వచ్చిందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధేసింది

**ఆ పార్టీ కుట్రలను ప్రజలు మరిచిపోలే: భట్టి**

**అరికెపూడి గాంధీ ఏ పార్టీ ఎమ్మెల్యేనో..ఇటీవల అసెంబ్లీలో సభాపతి చెప్పారు**

**గతంలో నన్ను సీఎల్పీ నేతగా లేకుండా చేశారు**


**పీఏసీ చైర్మన్ పదవి కూడా నాకు ఇవ్వలేదు**

**ప్రజాస్వామ్యాన్ని భ్రష్టుపట్టించింది బీఆర్ఎస్సే: భట్టి**



పెద్దపల్లి, సెప్టెంబరు 14 : ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ అనిపిస్తోందని, అతిగా ముందుకు పోతే ఎలా నియంత్రించాలో ప్రభుత్వానికి తెలుసని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి మధ్య జరుగుతున్న వివాదంపై నందిమేడారంలో మీడియా అడిగిన ప్రశ్నలకు భట్టి స్పందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలి కాబట్టి, వాళ్లు బజారున తన్నుకుంటూ ఉంటా ఉంటే కొంత ఉపేక్షించామన్నారు. గాంధీ ఏ పార్టీకి చెందిన వారు అనే విషయమై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో పార్టీల వారీగా సభాపతి చెప్పారని, ఆయన తమ పార్టీ నేత కాదంటే ఎలా అని ఆయన బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ఎందుకు ఈ గందరగోళమని అన్నారు. గతంలో తనను సీఎల్పీ నేతగా లేకుండా చేశారని, పీఏసీ చైర్మన్ పదవి తనకు ఇవ్వకుండా వేరే వాళ్లకు ఇచ్చారని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువల గురించి బీఆర్ఎస్ ఇప్పుడు మాట్లాడవద్దని సూచించారు. సీఎల్పీ లేకుండా ఆనాడు బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలు మరిచిపోలేదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టిపోవడానికి కారణం బీఆర్ఎస్ పార్టీ అని మండిపడ్డారు. ఎమ్మెల్యేల వివాదం వెనుక ఒక పెద్ద తల ఉందంటున్న బీజేపీ నాయకులు రాజకీయ ఉనికి కోసం తహతహలాడుతున్నారని, వారిని ప్రజలు పట్టించుకోరని భట్టి అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదు, మోటార్లు నడువవని అన్న బీఆర్ఎస్ నాయకులకు చెంప దెబ్బ కొట్టేలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. భవిష్యత్తులో తెలంగాణను పవర్ మోడల్ రాష్ట్రంగా చూడబోతున్నామని, 2029-30 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు ధర్మారం, పెద్దపల్లిలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. వ్యవసాయ రంగానికి భవిష్యత్తులో సౌర విద్యుత్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీ?ధర్ బాబు మాట్లాడుతూ.. హైదారాబాద్‌లో ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటుంటే ఆ నెపాన్ని కాంగ్రెసపై రుద్దడం సరైంది కాదన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమకు రెండు కళ్ల లాంటివన్నారు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం సృష్టిస్తుంది బీఆర్ఎస్ పార్టీయేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ధర్నాలు చేసుకునేందుకు ప్రతిపక్షాలకు స్వేచ్ఛనిచ్చినా.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోన్న బీఆర్ఎస్ నేతలు భౌతిక దాడులను ప్రోత్సహిస్తున్నారని హైదరాబాద్‌లో మండిపడ్డారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ.. పదేళ్లు పాలించినోళ్లు పది నెలలు కూడా ఓపికగా ఉండలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

# హిందీ, స్థానిక భాషల మధ్య పోటీ లేదు: అమిత్‌షా



న్యూఢిల్లీ, సెప్టెంబరు 14: హిందీ, ఇతర భారతీయ భాషల మధ్య ఎప్పుడూ పోటీ ఉండదని, అవి మిత్ర భాషలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అన్ని ఇతర భారతీయ భాషలను బలోపేతం చేసేదాకా హిందీని ప్రోత్సహించడం సాధ్యంకాదన్నారు. హిందీ అన్ని స్థానిక భాషలకు మిత్రుడి వంటిదన్నారు. శనివారం హిందీ దివస్ సందర్భంగా నాలుగో అఖిల భారతీయ రాజ్‌భాషా సమ్మేళన్‌ను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ.. హిందీని ఒక కమ్యూనికేషన్ భాషగా, ఒక ఉమ్మడి భాషగా, ఒక సాంకేతిక భాషగా, ఇప్పుడు అంతర్జాతీయ భాషగా మార్చేందుకు ప్రతిజ్ఞ చేసేందుకు హిందీ దివస్ ఒక సందర్భమన్నారు. హిందీని అధికారిక భాషగా స్వీకరించి 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు.

# కోల్‌కతాలో పేలుడు కలకలం.. ఎన్ఐఏ దర్యాప్తునకు బీజేపీ డిమాండ్



కోల్‌కతా: సెంట్రల్ కోల్‌కతాలోని శనివారంనాడు జరిగిన పేలుడు ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఈ పేలుడుతో ఫుట్‌పాత్‌పై జీవనం సాగించే 58 ఏళ్ల బపిదాస్ అనే రాగ్‌పికర్ గాయపడ్డాడు. మధ్యాహ్నం 1.45 నిమిషాలకు ఈ పేలుడు జరగడంతో తల్టాల పోలీస్ స్టేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఎన్ఆర్ఎస్ ఆసుపత్రికి తరలించినట్టు స్టేషన్ ఆఫీస్ ఇన్‌చార్జి తెలిపారు. బ్లాచ్మాన్ వీధి ప్రవేశమార్గం వద్ద ఒక ప్లాస్టిక్ గోనెసంచీని కనుగొన్నట్టు చెప్పారు. నిరసనలతో అట్టుడికిన ఆర్జే కర్ మెడికల్ ఆసుపత్రి వద్ద ఎవరికీ చెందని బ్యాగు ఒకటి కలకలం సృష్టించిన మరుసటి రోజే సెంట్రల్ కోల్‌కతాలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

# లోక్‌సభలో విద్వేషం పంచే, పెంచేవాళ్లే ఎక్కువ

ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే బాధ్యతగా ఉండాలన్నారు. ఈ దేశంలో కొందరు ద్వేషాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని మనమంతా గుర్తించి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు(మైనారిటీ వ్యవహారాలు) మహ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ మైనార్టీ విద్యాలయాల సంస్థ డైరెక్టర్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ పాల్గొన్నారు.

# అంతిమ ఘడియల్లో కశ్మీర్ ఉగ్రవాదం

కుటుంబ పార్టీలు, మరోవైపు కలలను నెరవేర్చుకునే ప్రయత్నంలో ఉన్న తన చెల్లెళ్లు, కుమార్తెలు ఉన్నారని ప్రధాని అన్నారు. ఉగ్రవాదం, వారసత్వ రాజకీయాలు సుందర కశ్మీర్‌ను దారుణంగా దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం దోడా జిల్లాలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గత 42 ఏళ్లలో ఇక్కడ పర్యటించిన తొలి ప్రధానిగా ఆయన ప్రత్యేకంగా నిలిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో కశ్మీరీ భాషలో ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు భవిష్యత్‌ను నిర్దేశించేవని పేర్కొన్నారు. ఇకపై ఈ ప్రాంతంలో కర్ఫ్యూలు ఉండవన్నారు. స్వాతంత్ర్యం వస్తూనే కశ్మీర్‌పై విదేశీ శక్తులు కన్నేశాయని, తర్వాత కుటుంబ పార్టీలు ప్రజలను వంచించాయని విమర్శించారు. వెనుకబాటు పాపం ఆ మూడు పార్టీలదేనని, అవినీతి, భూకబ్జాలను ప్రోత్సహించి ప్రజల హక్కులను హరించాయని ధ్వజమెత్తారు. 2000 సంవత్సరం నుంచి నిలిచిపోయిన పంచాయతీ, బ్లాక్, జిల్లా డెవల్‌పమెంట్ కౌన్సిల్స్ ఎన్నికలు నిర్వహించి కొత్త తరాన్ని ప్రోత్సహించామని, తద్వారా 35 వేలమంది యువత పదవులు చేపట్టారని మోదీ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో శ్రీనగర్ లాల్‌చౌక్ వద్దకు కేంద్ర హెూమంత్రి కూడా వెళ్లలేకపోయారన్నారు.


# అల్విదా కామ్రేడ్!

డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరాట్, మాణిక్ సర్కార్, పినరయి విజయన్, బృందాకరాట్, బీవీ రాఘవులు, సుభాషిణీ అలీ తదితరులు అంతిమయాత్రను ముందుండి నడిపించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ నేతలు బి.మధు, తమ్మినేని వీరభద్రం, శ్రీనివాసరావు, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, టి.సాగర్, డీజీ నర్సింహారావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.



# సాక్ష్యాధారాల ధ్వంసంపై ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ అరెస్టు

కోల్‌కతా, సెప్టెంబరు 14: దేశాన్ని కుదిపేస్తున్న కోల్‌కతా ఆర్జీ కర్ వైద్య కళాశాల విద్యార్థిని హత్యాచార కేసులో ఆ ఆస్పత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మరోసారి అరెస్టు చేసింది. సాక్ష్యాధారాల ధ్వంసంతో పాటు విచారణను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని అభియోగాలు మోపింది. వీటితో పాటు, ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం చేసినందుకు కేసును తొలుత విచారించిన తలా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) అభిజిత్ మండల్‌ను కూడా అరెస్టు చేసింది. మండల్‌ను కొన్ని గంటల పాటు విచారించిన సీబీఐ.. ఆయన నుంచి సరైన జవాబులు రాకపోవడంతో అదుపులోకి తీసుకుంది. 8 సార్లు ప్రశ్నించినా.. ప్రతిసారీ వేర్వేరు సమాధానాలు ఇచ్చారని పేర్కొంది. ఈ కేసులో 17వ తేదీ నాటికి కోల్‌కతా హైకోర్టుకు నివేదిక ఇవ్వాల్సి ఉంది. మరో ఇద్దరు కోల్‌కతా పోలీసులపైనా సీబీఐ నజర్ పెట్టినట్లు సమాచారం. కాగా, అంతకుముందు సీబీఐ.. సందీప్ ఘోష్‌పై హత్యాచారం అభియోగాలను నమోదు చేసినట్లు పీటీఐ పేర్కొంది. మరోవైపు మెడికోపై హత్యాచారం కేసులో సందీప్ ఇప్పటికే సీబీఐ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై ఆయనను దర్యాప్తు సంస్థ ఈ నెల 2న అరెస్టు కూడా చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఆగస్టు 9న యువ వైద్యురాలు.. ఆర్జీ కర్ సెమినార్ హాల్‌లో హత్యాచారానికి గురయ్యారు. హాల్‌లోకి వెళ్లి బయటకు వస్తున్నట్లుగా ఉన్న సీసీ టీవీ దృశ్యాల మేరకు వాలంటీర్ సంజయ్ రాయ్‌ను సీబీఐ అరెస్టు చేసింది. పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. నార్కో టెస్టు చేయాలనుకున్నా.. అతడు ఒప్పుకోకపోవడంతో సాధ్యం కాలేదు.



# ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా తిరస్కరించాను

నాగ్‌పూర్, సెప్టెంబరు 14: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా.. తాను ఆ ప్రతిపాదనను తిరస్కరించానని చెప్పారు. శనివారం నాగ్‌పూర్‌లో జర్నలిజం అవార్డుల వేడుకలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, "ఒకసారి ఓ నేత నా వద్దకు వచ్చారు. మీరు ప్రధాని రేసులో నిలబడితే మేమంతా మీకు మద్దతు పలుకుతామని ఆయన నాతో చెప్పారు. అయితే, ప్రధాని కావడం నా లక్ష్యం కాదు. నేను అనుకున్న దానికి నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను." అని కరాఖండీగా ఆయనతో చెప్పానని తెలిపారు. ఏ నేతతో ఎప్పుడు ఈ వ్యాఖ్యలు చేసింది ఆయన చెప్పలేదు.

# అవకాశం ఇవ్వండి సేవ చేసి చూపిస్తా



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జనసముద్రం న్యూస్ చిగురు మామిడి కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 14

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల గుండె పోటు తో కి.శే బోయిని సంపత్ (40) మరణించారు. వారి భార్య అంజలి, కుమారులు సాయి తేజ్, వరుణ్ తేజ్ నిరుపేద కుటుంబనికి చెందినవారు. నవాబుపేట గ్రామ మాదిగ కుల బందవులు అందరూ కలిసి వారి కుటుంబానికి 30,400 వేల రూపాయలు ధైర్యం చెప్పి ఆర్థిక భరోసా అందజేయడం జరిగింది....కులం పెద్ద మనుషులు కలిసి మాట్లాడుతూ కీ.శే బోయిని సంపతి ఇటీవల స్వర్గస్తులై నారు వారి కుటుంబాన్ని అందరూ కలిసి పరామర్శించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి వారి కుటుంబం అందరికి మనోధైర్యాన్ని నింపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుల సభ్యులు బోయిని ఆది మల్లయ్య, బోయిని సదయ్య, బోయిని కొమురయ్య, బోయిని సంపత్, బోయిని వెంకటయ్య , బోయిని రామయ్య,బోయిని జగతి పాల్, బోయిన సతీష్, బోయిని సంపత్, బోయిని మనోజ్, బోయిని వేణు, బోయిని వెంకటయ్య, మట్టెల కొమురయ్య, బోయిని రాజయ్య, బోయిని బాలకృష్ణయ్య, బోయిని మొండయ్య, కాశపాక లక్ష్మయ్య,బోయిని దేవేందర్, మట్టెల దేవయ్య, కోరేపు రాజు,సతీష్, అశోక్, ఉమేష్, ప్రశాంత్, శీను, మధు, శీను, ఎడెల్లి బాబు, మట్టెల విజయ్, ఎలగందుల సంజీవ్, మట్టెల శివ, తదితరులు కుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైన 2 లక్షల రూపాయల రుణమాఫీ అందరికీ చేస్తా మనీ ఉపముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నరైతాంగం.

జనసముద్రం సెప్టెంబర్ 14 బ్యూరో చీఫ్, టి జి %డ% ఎ పి.

ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా2 లక్షల రూపాయల రుణమాఫీ తప్పకుండా అందరికీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి శ్రీమల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావులు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రులు ఇద్దరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రుణాలు చెల్లించాల్సిన రైతులు తెలిపారు.అనేక కారణాలతో 50 వేల రూపాయల దాకా రుణమాఫీ కాని వారు భద్రాచలం నియోజకవర్గం లో కూడా వేల సంఖ్యలోని ఉన్న ట్లుగా తెలుస్తోంది. అప్పులు చెల్లించాల్సిన వారి పర్మినెంట్ నివాసాలు, వారి ఓట్లు తెలంగాణ రాష్ట్రంలోఉన్నప్పటికీ వీరి భూములు సమీప రాష్ట్రంలో ఉన్నాయన్న నెపంతో కొంతమందికి రుణాలు మాఫీ కాలేదు.తెలంగాణ లోనే ఉంటుఓట్లు వేయించుకోవడానికి మాత్రంపనికొచ్చే వీరు రుణమాఫీకి అర్హులు కాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని ప్రజలు సందేహ పడుతున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోకముందు రుణమాఫీ హామీలు ఇచ్చిన రాజకీయ పార్టీ లుప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పటికీ, గత పదేళ్ల నుండి రావణకాష్టంలా ఈ సమస్యలు పరిష్కారమవడం లేదు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రుణమాఫీ చేయడంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోగతంలో మాదిరిగా అందరికీ రుణమాఫీ జరుగుతుందని భావించిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. రుణమాఫీ లబ్ధిదారుల ఎంపికలో ప్రాథమిక కోపరేటివుసహకార సొసైటీల సిబ్బంది లో కొందరి కారణంగా రుణమాఫీ అందరికి అందడం లేదని రుణమాఫీ అందని వారు భావిస్తు న్నారు. మంత్రుల ప్రకటనతో హర్షం వ్యక్తం చేస్తున్న రుణగ్రహీతులు, గత పదేళ్లుగా రుణమాఫీ కాని వారందరికీ కూడా న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## ఎర్రగడ్డ బజార్లో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీరోల్ ఎస్సై

జన సముద్రం ( డోర్నకల్ డివిజన్) మహబూబా జిల్లా కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో ఎర్రగడ్డ బజార్లో అన్నదాన కార్యక్రమం జరిగింది .ఈ అన్నదాన కార్యక్రమంలో మోదుగుల గూడెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిరోల్ ఎస్సై సిహెచ్ నగేష్ ముఖ్య అతిథిగా వచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కమిటీ సభ్యులందరి కలిసి ఎస్సై సన్మానించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఎస్సై వచ్చినందుకు ఎర్రగడ్డ కమిటీ సభ్యులందరూ ధన్యవాదాలు తెలిపారు.



## సాయిరాం యూత్ గణేష్ మండలి వద్ద ఘనంగా కుంకుమ పూజలు

### సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ భీమారం: గణేష్ నవరాత్రులలో భాగంగా భీమారం గ్రామంలోని రావి చెట్టు దగ్గరలోని సాయిరాం యూత్ గణేష్ మండలివద్ద శనివారం రోజున వేద పండితులు తిరునగిరి కన్నయ్య ఆధ్వర్యంలో కుంకుమ పూజ పుష్ప అభిషేకం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వేద పండితుల కన్నయ్య మాట్లాడుతూ 1976 సంవత్సరంలో గ్రామపంచాయతీ భవనంలో మొదటిసారిగా గణపతిని ప్రతిష్టించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న సాయిరాం యూత్ గణేష్ మండలి వారికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సాయిరాం యూత్ గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు

## ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వస్తున్నా

## పట్టభద్రులకు న్యాయం జరిగేలా పనిచేస్తా

## కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని ఆశిస్తున్నా

## ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి



హుజురాబాద్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14 కరీంనగర్ ప్రతినిధి రాబోయే పట్టబద్దుల ఎన్నికల్లో తనకు పట్టభద్రులు అవకాశం కల్పించి గెలిపిస్తే సేవచేసి చూపిస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం హుజరాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎన్నికల కోసం ఓటర్ల ఎన్రోల్ కార్యక్రమం మొదలుపెట్టానని, డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన పట్టబద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. గతంలో ఓట్లు ఉన్న అభ్యర్థి కూడా మరోసారి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల్లో సుమారు 20 లక్షల మంది పట్టబద్రులు ఉన్నారని, వారందరి అభివృద్ధి కోసం తాను గెలిచిన తర్వాత వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను చూసి ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. యుపిఎస్సి తరహాలోనే టీపీఎస్సీలో కూడా ఖచ్చితమైన జాబ్ క్యాలెండర్ అమలయ్యేలా చూస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా పెండింగ్లో ఉన్న డిఏ గురించి మాట్లాడి అమలయ్యేలా చూస్తానని, ప్రైవేట్ ఉద్యోగులకు కూడా 12 నెలల జీతం ఇచ్చేలా యాజమాన్యాలతో చర్చిస్తానన్నారు. ప్రైవేట్ ఉద్యోగులందరికీ ఆరోగ్య భరోసా ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లను కూడా ఇప్పించేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని అన్నారు. దీంతోపాటు తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో యూనివర్సిటీల భూములు కబ్జాకు గురయ్యాయని వాటన్నిటిని హైడ్రాతరహాలో తిరిగి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు.

# అరికెపూడి బిఆర్ఎస్ లో ఉన్నట్టా.. కాంగ్రెస్ లో చేరినట్టా స్పష్టం చేయాలి.

**రేవంత్ రెడ్డి రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తున్నారు**

**విద్వేషాలు రెచ్చగొట్ట వద్దని బిఆర్ఎస్ శ్రేణులకు ఏకపక్షంగా డీజీపీ వార్నింగ్ హాస్యాస్పదం**

**ఇందిరమ్మ రాజ్యం అంటూ ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ ధ్వజం**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్,(సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్ 13:

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బిఆర్ఎస్ లో ఉన్నట్టా.. కాంగ్రెస్ పార్టీలో చేరినట్టా స్పష్టం చేయాలని,ప్రెస్ మీట్ లో నీళ్లు నములుతూ,స్పష్టత లేకుండా మాట్లాడుతున్న అరికెపూడి కి దమ్ముంటే గులాబీ కండువా వేసుకొని,బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫోటో తన పక్కన పెట్టుకుని మాట్లాడాల్సి ఉండేనని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ సవాల్ విసిరారు.శుక్రవారం పత్రిక ప్రకటనలో సతీష్ కుమార్ ఈ విధంగా పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిసారి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఏదో ఒక హైడ్రామాకు తెరలిపి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు.విపక్ష పార్టీ ఎమ్మెల్యే పై దాడి చేయించిన సీఎం,నేడు శాంతి భద్రతల పేరెత్తడం విడ్డూరంగా ఉందన్నారు. రుణ మాఫీ పై,వరదలపై ప్రశ్నిస్తే ప్రజల దృష్టిని మరల్చేందుకు సరికొత్త నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు మీటింగ్ పెట్టుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నేతలు అంటే ముఖ్యమంత్రికి ఎందుకు అంత వణుకు అని,రాష్ట్ర వ్యాప్తంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టు చేయడం, అదుపులోకి తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను రేవంత్ అమలు చేస్తున్నారని మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి నివాసం పై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులను,కాంగ్రెస్ కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాదు అరెస్టు చేయాలని దుయ్యబట్టారు. విద్వేషాలను రెచ్చగొట్టవద్దని రాష్ట్ర డిజిపి ఏకపక్షంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చెప్పడం చూస్తుంటే ఎమర్జెన్సీని తలపించేలా కనిపిస్తోందన్నారు.డీజీపీ ఏకపక్షంగా మాట్లాడినట్టు కనిపించిందన్నారు.దాడికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెపూడి గాంధీ అనుచరులైతే,వార్నింగ్ మాత్రం బిఆర్ఎస్ నేతలకు ఇస్తారా. ఇది హాస్యాస్పదంగా ఉందన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే విపక్ష ప్రజా ప్రతినిధులపై దాడులకు తెగబడుతున్నారని,తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తి స్తామంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు.



## కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎస్ .ఎస్ .కాలనీ వినాయకుడి మండపమునకు బోలా శంకర్ యూత్ అసోసియేషన్ సభ్యులు

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 14

ప్రదీప్ కుమార్ (ఆర్కిటెక్) ,గణపతి ,నరసింహ వారి ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు .పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ ,గడ్డం వీర, పులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గణేష్ మండపాలు సందర్శించిన

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 14

అనసూయమ్మ మహంకాళి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 1, తులసి నగర్ 1, తులసినగర్ 2, కాకతీయ నగర్ మహాత్మాగాంధీ నగర్, జన్మభూమి కాలనీ, పీజేఆర్ నగర్ కాలనీ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమం మరియు అన్న సమారాధన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో కాలనీల అసోసియేషన్ సభ్యులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ స్వర్గస్తులు అయ్యారన్న

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 14 విషయాన్ని తెలియచేయడానికి చింతిస్తూ... 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు 119 ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గార్లు కూన వెంకటేష్ గౌడ్ పార్థివదేహానికి నివాళులు అర్పించి శ్రదంజలి ఘటించారు.



## దేశ రక్షణ కొరకు బిజెపిలో చేరండి

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 14,

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం లోని ఐబి చౌరస్తాలో

దేశ రక్షణ కొరకు దేశ హితం కోసం దేశ శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి సీనియర్ నాయకులు గోనె శ్యాంసుందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా సభ్యత్వ నమోదును ప్రారంభించి వారు మాట్లాడుతు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు విశ్వసించారు కాబట్టి మూడుసార్లు వరుసగా బిజెపికి అవకాశం ఇచ్చారని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచడానికి అన్ని వర్గాల ప్రజలు యువత బిజెపిలో సభ్యత్వం తీసుకొని సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. వ్యాపారస్తులు ఆటో కర్షకులు హమాలీ కార్మికులకు బిజెపి పార్టీ సభ్యత్వం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి, కోకన్వీనర్ శ్రీకృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ,జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్,సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,మండల నాయకులు ఎనగందుల తిరుమలేష్,సదాల శివకుమార్,అనిల్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం నాయకుడు కూన వెంకటేష్ గౌడ్ మృతి

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 14

తనకు వ్యక్తిగతంగా చాలా పెద్ద లోటని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారు విచారణ వ్యక్తం చేశారు. శనివారం గాజులరామారంలోని వెంకటేష్ గౌడ్ నివాసానికి వెళ్లిన బండి రమేష్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేష్ గౌడ్ నిబద్ధతతో, నిజాయితీతో రాజకీయాలు నిర్వహించారని రమేష్ గారు ఈ సందర్భంగా కొనియాడారు.

## గజగట్లపల్లి లో గణనాథుడు కి ఘనంగా లిపూజలు.



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం మెదక్ జిల్లా సెప్టెంబర్ 14చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో దౌల్తాబాద్ రామారావు శర్మ పంతులు ఆధ్వర్యంలో శనివారం వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యదగౌడ్ రాజగౌడ్ బర్మల రవి బండారు రవి మహిపల్ పూజలో పాల్గొన్నారు.



## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం సెప్టెంబర్ 14

కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట లోని ల్యాండ్ మార్క్ 2 లో గణపతి నవరాత్రుల ఉత్సవాల భాగంగా అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణపతిని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో బౌరాంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెలు బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళి యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి బైండ్ల గోపాల్, కాలనీ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రవి కోసరు, నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జోన్స్, ప్రేమ్, మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....





## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా పొన్నం యువసేన.

### మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన తంగళ్ళపల్లి రమేష్.

జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ (సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్14:



మృతదేహా కుటుంబానికి కష్టంలో తోడుగా కన్నీళ్ళల్లో అండగా పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రము లో మరణించినటువంటి అంబాల వెంకటస్వామి వారి మృతి దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మరణించినటువంటి అంబాల వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని ఎల్కతుర్తి మండలం లో నిరుపేదల కుటుంబాలకు కష్టంలో తోడుగా కన్నీళ్లలో అండగా పొన్నం యువసేన అందుబాటులో ఉంటుందని పొన్నం యువసేన అనే పేరుతో నడిచే అటువంటి కార్యక్రమాలు నిరంతరం నిరుపేదల కోసమే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ యూత్ సీనియర్ నాయకులు రమేష్ చారి అంబాల జగన్ అంబాల మధు అంబాల కిట్టు దాట్ల సాగర్ అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.


# కి(లేడి) పై జమ్మికుంట (టౌన్) సి.ఐ.కి ఫిర్యాదు.

## రిపోర్టర్ ముసుగులో భూకబ్జాలు.

## సహజీవనం ముసుగులో కొనసాగుతున్న వ్యభిచారము.



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 సెప్టెంబర్



కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో అక్రమ సహజీవనం ముసుగులో వ్యభిచారం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళా సామాజిక కార్యకర్త రాం. పద్మ జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవికి ఫిర్యాదు చేయడం జరిగింది. జమ్మికుంట లో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సిని శ్రీనివాస్ (ఒంటరి పురుషుడు) మాయలేడితో అక్రమంగా సహజీవనం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై జమ్మికుంట పోలీస్ శాఖ ఏ మేరకు స్పందిస్తుందోనని జమ్మికుంట పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు వేచి చూస్తున్నారు. కి లేడి నర్సిని రేణుక తన భర్త ఢీకొండ వెంకటేశం తో ఎలాంటి విడాకులు తీసుకోకుండా పెద్దపెల్లి నుండి జమ్మికుంటకు వచ్చి పలువురు వ్యక్తులను మోసం చేస్తూ దాడులకు దిగుతుండడంతో జమ్మికుంట పట్టణంలో చర్చినీయాంశంగా మారింది. కిలేడీ (మాయలేడి) చేసే అరాచకాలపై కమిషనర్ ఆఫ్ పోలీస్ (సిపి) కరీంనగర్ అభిషేక్ మహంతికి, తెలంగాణ డిజిపి కి ఫిర్యాదు చేయడం జరిగింది. జమ్మికుంట మున్సిపల్ ఆవాస ప్రాంతంలో జరిగే అక్రమ సహజీవనం, వ్యభిచారానికి పోలీసు అండదండలు ఉన్నాయా... అనే అంశం ప్రశ్నార్థకంగా మారింది. జమ్మికుంట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నర్సిని శ్రీనివాస్ తనకున్న పలుకుబడితో జమ్మికుంట ఆవాస ప్రాంతంలో సర్వేనెంబర్ 887లో భూకబ్జాలకు పాల్పడి మున్సిపల్ శాఖ అనుమతి లేకుండా బహుళ అంతస్తుల భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. పలువురిపై తప్పుడు వార్తలు రాస్తూ పైశాచిక ఆనందం పొందుతుంటాడు. ఉపాధ్యాయుడైనటువంటి నా భర్త రాం.రాజయ్య పై తప్పుడు వార్తలు రాసిన విషయం తెలిసిందే. చట్టానికి లోబడి మాత్రమే మేము వ్యవహరిస్తున్నామని రాం. పద్మ జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవి తో చర్చించడం జరిగింది.సదరు కి(లేడి), మాయలేడి నర్సిని రేణుక, ఢీకొండ రేణుక,ఉరఫ్ మద్యం బెల్టు షాప్ రేణుకరెండు ప్రాంతాలలో ఓటు నమోదు, ఇరువురి భర్తలు (ఢీకొండ వెంకటేశం, నర్సిని శ్రీనివాస్) నామదేయులతోఎన్నికల కమిషనర్ ను, హుజురాబాద్ కోర్టు జడ్జిని, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, హుజురాబాద్ ఆర్డీవోను జమ్మికుంట తహాసిల్దార్ ను మోసగిస్తూనే ఉంది.హుజురాబాద్ కోర్టు ఆర్డర్ ను, ఫిర్యాదులను జమ్మికుంట (టౌన్) పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయవద్దని రాం. పద్మ మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవి స్పందించి సదరు కి(లేడి) నర్సిని రేణుక, నర్సిని శ్రీనివాస్ ఇరువురిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రాం.పద్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.







## మహాలక్ష్మి పథకం యొక్క హామి పత్రాల అందజేత

జన సముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 14

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం లోని మాదారం టౌన్షిప్ గ్రామపంచాయతీ లో మహాలక్ష్మి పథకం యొక్క హామీ పత్రాలను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని కేవలం 500 రూపాయలకే ఎల్పిజి సిలిండర్ను అందించాలనే లక్ష్యంతో దిగువ ఉన్న వారి పై ఆర్థిక భారం పడకూడదని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం పంచాయతీ సెక్రెటరీ సౌందర్య, రేషన్ డీలర్ నామ సాని శంకరయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ భయ్యా మొగిలి, మాజీ వార్డు మెంబర్ గోదాల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటపల్లి ఎల్లయ్య, పాల్గొన్నారు.



## అయోధ్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

### -ముఖ్యఅతిథులుగా పాల్గొన్న చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ పంగరెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 8వ వార్డులో శుక్రవారం రోజు రాత్రి అయోధ్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జంఖానా గూడా వసుంధర థియేటర్ సమీపంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,స్థానిక వార్డు సభ్యులు పంగారెక్క స్వామిలు విచ్చేసి గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన అనంతరం పూజకు విచ్చేసిన స్థానిక భక్తులకు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16 సోమవారం రోజు గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన శోభాయాత్రను నిర్వహించాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కర్ణాకర్,పరశురాం,కూర శివ నాగేందర్ మరియు యూత్ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అచలాపూర్ లో మహాలక్ష్మి హామీ పత్రాలు అందజేత

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 14

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలాపూర్ గ్రామంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా అభయహస్తం వంటగ్యాస్ సబ్సిడీ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురలీధర్ రావు, అనంతరం వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని అన్నారు. గ్యాస్ సబ్సిడీ నాలుగు రోజులలో మీ అకౌంట్ లోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బండి పోచం, మాజీ సర్పంచ్ శంకరమ్మ, పాపయ్య,సంతోష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## రిపోర్టర్ జహంగీర్ ను పరామర్శించిన టిజెయూ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టు మొహమ్మద్.జహంగీర్ సతీమణి అయిన యాస్మిన్ ఇటీవల గుండె పోటుతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం జహంగీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ జహంగీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్,ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్ కుమార్ లు ఉన్నారు.



## బీటీ రోడ్డు మరమ్మత్తు పనుల పరిశీలన

జనసముద్రం దినపత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 14,

మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అచలాపూర్ గ్రామంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ఆదేశాల మేరకు బీటీ రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించామని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మురలీధర్ రావు అన్నారు. వారు మాట్లాడుతూ అచలాపూర్ టు కొమ్ముగూడెం గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే వారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపీ వివేక్ ఉన్న సమయం లోనే 58 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు వేయడం జరిగిందని మళ్లీ పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పది లక్షల రూపాయలు మరమ్మత్తుల కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో శంకుస్థాపనలకే పరిమితమయ్యారని నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బండి పోచం, మాజీ సర్పంచ్ శంకరమ్మ, పోచయ్య,పాపయ్య, ఏముర్ల నారాయణ, ఈర్ల నారాయణ, ఈర్ల సంతోష్, పంచాయతీ సెక్రెటరీ కల్పన తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాందేవ్ మొబైల్ షోరూంను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో నూతనంగా శ్రీ రాందేవ్ మొబైల్ షోరూంను ప్రారంభించిన భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా షోరూం ప్రొప్రైటర్ భరత్ పటేల్ కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాణ్యత గల ఎలక్ట్రానిక్స్ ఐటమ్స్ ను అమ్మాలని వినియోదారుల యొక్క మన్నలను పొందాలని తెలిపారు.వారితోపాటు షోరూం ప్రొప్రైటర్ ప్రకాష్ పటేల్,రమేష్ పటేల్,కృష్ణ,నాయకులు గొర్రెంకల శివశంకర్,ఎక్బాల్ చౌదరి,అనీఫ్,మేమాన్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోడంగల్ మున్సిపల్ చైర్మన్. ఆర్ జగదీశ్వర్ రెడ్డి.

కొడంగల్ మండల్ సెప్టెంబర్ 14 జనసముద్రం న్యూస్.

యాదవ్ వినాయక ఉత్సవ కమిటీ, వడ్డర్ గల్లీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్ జగదీశ్వర్ రెడ్డి. మరియు వైస్ చైర్మన్ ఉషారాణి. కాలనీవాసులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు.



## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య

బోనాకల్, ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, జనసముద్రము న్యూస్, సెప్టెంబర్ 14:- మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేసి ఎరువుల నిల్వల గురించి తెలుసుకున్నారు. మండలంలోని ప్రతి ఒక్క ఎరువుల డీలర్ పాస్ మిషన్ లో రైతుల వివరాలు నమోదు చేసిన తరువాత మాత్రమే రైతులకి ఎరువులు అందజేయాలి. స్టాక్ రిజిస్టర్ లో (యూరియా, డిఎపీ, సంకీర్ణ ఎరువుల) కొనుగోలు, అమ్మకం వివరాలు ప్రతి రోజు తప్పకుండా నమోదు చేయాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి పాల్గొన్నారు.







## అన్న ప్రసాద వితరణ కార్యమ్రమాన్ని ప్రారంబించిన మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో గల ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొని,అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యమ్రమాన్ని ప్రారంబించిన బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండ ప్రవీణ్,సామల వేణు,టంటం రాఘవేందర్,గోరుకంటి నరేశ్,ఎలుగల నరేందర్,బింగి చంద్రశేకర్ యాదవ్,గోరుకంటి మహేష్,పెరబోయిన నరేశ్ యాదవ్,టంటం గణేష్ మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గోన్నారు ..

# అహంభావంతో కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి - చంద్రశేఖర్ యాదవ్




జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 14 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఏ. రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం చేసిన 7లక్షల కోట్ల అప్పును తీరుస్తునే,రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి సహరించాలి కానీ, సొంత ఇమేజ్ పెంచుకోవడానికి ఇలాంటి కించపరిచే మాటలు మాట్లాడం చాలా సిగ్గుచేటు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏనాడు ఇలాంటి సంఘటలను చూడలేదు అని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉన్న శాంతి భద్రతల గురించి ఎప్పుడైనా మాట్లాడారా అని అడిగారు. ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టేలా మాట్లాడడం సబబు కాదని,ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు,అందరి సహకారంతోనే ఈరోజు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని సొంతం చేసుకుందని, మహిళలను అవమానిస్తూ,సంఘ విద్రోహ శక్తిగా మారుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తక్షణమే రాష్ట్ర ప్రజలకు,మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీని రెండు దఫాలు గెలిపిస్తే, తెలంగాణ ప్రజలను ఆగం చేసి,దోచుకుతిన్నారు.మీ అహంకారాన్ని అణచివేయడానికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని ఇచ్చారని గుర్తుచేశారు.అధికారం పోతే ఇంత దిగిజరిపోవాలా,మీ ఓటమిని అంగీకరించకుండా ఇంకెన్నాళ్ళు ఈ నాటకాలు, ఇకనైనా ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి, ప్రజలు ఏర్పరుచుకున్న ప్రజా ప్రభుత్వం పై బురద జల్లడం మానేసి,మీరు చేసిన తప్పులకి ప్రాయశ్చిత్తం చేసుకోండి అని తెలిపారు. ఏమేం తప్పులు చేశారో తెలుసుకుని సరిదిద్దుకోవాలి కానీ..మీ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి,మిమ్మల్ని మీరు సమర్థించుకోవడానికి ఇలాంటి కారణాలు చెప్పి దుష్ప్రచారం చేయడం నిజంగా హాస్యాస్పదం అని అన్నారు.

# పెద్దపల్లిలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్ 14 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

ఎస్సారెస్పీ టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు , ఎస్ఈ ఎన్.పి.డి.సి.ఎల్ బోన నిర్మాణ పనులకు, పెద్దపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దరాతి పల్లి 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి కింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులకు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జెండా చౌరస్తా ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్ లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల చిరకాల వాంఛ పత్తిపాక తప్పనిసరిగా నిర్మిస్తామని అన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ప్రాజెక్టు లే ఆధునిక దేవాలయాలు అనే భావించి ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిర్మించడం వల్లే పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు, ఓదెల మండలంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రజా ప్రభుత్వం మంజూరు చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ కోసం అవసరమైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చిందని, ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల అవసరాల కోసం మాత్రమే ఉంటుందని అన్నారు. పెద్దపల్లిలో భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకుని 30 కోట్ల రూపాయలతో 5 సబ్ స్టేషన్ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అమృత్ 2.0 , టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 50 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని 10 వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి జిల్లాలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం మంజూరు చేశామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రతినెల మహిళ ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం 400 కోట్లు ఖర్చు చేస్తుందని ఉపముఖ్యమంత్రి తెలిపారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే దిశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు తీసుకొని వస్తామని, వీటిని మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని, పైలెట్ ప్రాజెక్టు కింద అక్కడ సమీపంలో మరో 12 ఎకరాల భూమి సేకరించి మహిళల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, సబ్ స్టేషన్ల నిర్మాణం, అమృత్ 2.0 క్రింద 25 కోట్లతో త్రాగునీటి సరఫరా పనులు, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని, రాబోయే రోజుల్లో పనులు ప్రారంభించి చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రాజెక్టు నిర్మిస్తామని అన్నారు. ఓదెల మండలానికి సంబంధించి మానేరు నది పై బ్రిడ్జి నిర్మాణం , పెద్దపల్లి బైపాస్, సుల్తానాబాద్ బైపాస్ పనులు చేసేందుకు ముఖ్యమంత్రి సూచనప్రాయంగా ఆమోదం తెలిపారని, వీటి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. యువతకు ఉపాధి అందించే దిశగా టాస్క్ రీజనల్ సెంటర్ ను పెద్దపల్లిలో ఏర్పాటు చేశామని అన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఈ సంవత్సరం 3500 ఇండ్లు పెద్దపల్లి నియోజకవర్గం లో మంజూరు చేయబోతున్నామని తెలిపారు. రైతు సోదరులకు 2 లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి మిగిలిన అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కచ్చితంగా చేయడం జరుగుతుందని అన్నారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని, అదేవిధంగా పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెద్దపల్లి నుంచి జమ్మికుంట పోయే రోడ్డు పొత్కల్లపల్లి నుంచి వెళ్లే విధంగా రోడ్డు వేస్తే 14 కిలో మీటర్లు తగ్గుతుందని , ఓదెల మండలం శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు చాలా ఉపయోగపడుతుందని, ఆ బ్రిడ్జి త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల ప్రజలకు శాశ్వత సాగునీటి సమస్య పరిష్కరించేందుకు పత్తిపాక రిజర్వాయర్ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. సుల్తానాబాద్ లో మంజూరు చేసిన భూమిలో ఐటి టవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనలు సైతం పరిశీలించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్ర పతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామానికి చెందిన నర్మెట్ట సందీప్ అనే యువకుడు హైదరాబాదులో కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు ఇంటిదగ్గర తన తల్లి ఆరోగ్యం బాగా లేకపోవడం అలాగే కుటుంబ సమస్యలు వల్ల మనస్తాపం చెంది గత నెల 19వ తేదీన పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు శనివారం రోజున ఉదయం 11 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతుని తండ్రి నర్మెట్ట సురేష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు భీమారం హెడ్ కానిస్టేబుల్ మాచర్ల తెలిపారు



## శ్రీ రాందేవ్ మొబైల్ షోరూం ప్రారంబోత్సవంలో పాల్గొన్న టిజెయూ జిల్లా అధ్యక్షుడు షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో శనివారం రోజున నూతనంగా శ్రీ రాందేవ్ మొబైల్ షోరూంను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అనంతరం షోరూం ప్రొప్రైటర్ భరత్ పటేల్ కు శుభాకాంక్షలు తెలిపారు.వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్ మరియు జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా.

జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 14.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దొడ్డ రామారావు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం వారి స్వగృహానికి వెళ్లి దొడ్డ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుమారులు దొడ్డ లక్ష్మణకుమార్, దొడ్డ దిలీప్ కుమార్ లని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డ రామారావు మండలంలో మంచి వ్యాపారవేత్తగా పేరు ప్రఖ్యాతలు పొందారని వారి మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సి శ్రీనివాసరావు,కటకం గణేష్, సూర నరసింహారావు, జలగం రాములు, నగేష్,సతీష్,దిలీప్,సతీష్,మల్లేష్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో..... రాబోవు నాలుగేళ్లలో గుడివాడ ప్రగతి పథంలో పయనిస్తుంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.14.

శ్రీకాళహస్తి కాలనీలో 29లక్షలతో పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి అంటే ఎంతో ప్రజలకు చూపిస్తాం....దుర్మార్గుడు జగన్ బడి నుండి గుడి వరకు అన్నిటిని తాకట్టు పెట్టి.... కల్కి సినిమా విలన్ మాదిరి సహజ వనరులను దోచుకున్నాడు ప్రజల చిన్నచిన్న సమస్యలు పరిష్కారానికి గత పాలకులకు సంవత్సరాలు పట్టిందని..... రాబోవు నాలుగేళ్లలో గుడివాడ ప్రగతి పథంలో పయనిస్తుందని.... అన్ని రంగాల్లో గుడివాడను అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ రూరల్ మండలం శ్రీకాళహస్తి కాలనీలో 29 లక్షల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న నూతన పైప్ లైన్.... నిర్మాణ పనులకు అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ శ్రీకాళహస్తి కాలనీ ఏర్పడి 23 ఏళ్లు గడిచిన ప్రజలకు త్రాగునీరు ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. ప్రజల నీటి కష్టాలను ప్రత్యక్షంగా చూసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టామని..... 15 రోజుల్లో పైప్ లైన్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామనీ, శ్రీకాళహస్తి ప్రజల త్రాగునీటి సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. చిన్నచిన్న కారణాలతో, ప్రజలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్యలను పరిష్కరించేందుకు గత పాలకులకు తీరిక లేకుండా పోయిందని ఎమ్మెల్యే రాము దుయ్యబట్టారు.డ్రైన్లలో సిల్టు తొలగించడంతో వర్షాలు వచ్చిన గుడివాడలో రోడ్లపై నీరు నిలవకుండా....కాలువల్లో తూడు,కాడ తొలగించడంతో వరదలు వచ్చిన వేలాది ఎకరాలు మునగకుండా చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. దుర్మార్గుడు జగన్ బడి నుంచి గుడివరకు అన్ని తాకట్టు పెట్టి రాబోవు అని 15ఏళ్లలో వచ్చే ఆదాయంపై కూడా అప్పు చేశారని.... కల్కి సినిమా విలన్ మాదిరి రాష్ట్రంలోని సహజ వనరులన్నీ వైకాపా నేతలు దోచుకున్నారని ఎమ్మెల్యే రాము విమర్శించారు. ప్రధాని మోడీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అద్భుత పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఒక్కసారిగా అద్భుతాలు చెయ్యలేమని.... రాబోవు నాలుగేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో రాష్ట్ర ప్రజలు చూస్తారని ఆయన అన్నారు. గుడివాడ అని చెప్పగానే నవ్వుకునే పరిస్థితి నుండి మార్పు తెచ్చే దిశగా చర్యలు చేపట్టామని,ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని.... మనమందరం కలిసి గుడివాడ ప్రత్యేకతను చాటి చెపుదామని ఎమ్మెల్యే వెనిగండ్ల పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట మేరకు 100రోజుల్లోనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్నాం....రాబోవు 4ఏళ్లలో గుడివాడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గుడివాడ ఎన్డీఏ కూటమీ పార్టీల నాయకులు అన్నారు. అనంతరం స్థానిక వినాయక ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్ర మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ అన్న సమారాధనను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, గుడివాడ,రూరల్ , నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసె మురళి,దానేటి సన్యాసి రావు,గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు,మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎండిఓ వెంకటరమణ, మున్సిపల్ ఎం.ఈ విజయదుర్గా,డి.ఈ ప్రవీణ్, టిడిపి నాయకులు సమ్మెట బ్రహ్మాజీ, ఉంగరాల మురళి,గుత్తా చంటి,లింగం ప్రసాద్,చెవూరు జగన్మోహనరావు, కర్రే గిరి,యార్లగడ్డ సుదారాణి, మెరుగు మోజేశ్ , కార్యక్రమానికి బిజెపి నాయకులు అంగడాల సతీష్,మున్సిపల్,పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద పాల్గొన్నారు.




## 33,500రూ.లు పలికిన వినాయకుని లడ్డు వేలం పాటలో దక్కించుకున్న మారోజు శ్రీనివాసాచారి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 14, సున్నిపెంట, నంద్యాల జిల్లా.

వినాయక చవితి పండుగ సందర్భంగా నంద్యాల జిల్లాలోని సున్నిపెంట లో మారోజు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం ఏర్పాటు చేశారు. బుధవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా స్వామి వారిని పుర వీధుల్లో ఊరేగించి అనంతరం ఘనంగా నిమజ్జనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినాయకుని చేతిలోని లడ్డు వేలం వేయగా సున్నిపెంట కు చెందిన మారోజు శ్రీనివాసాచారి 33,500రూ.లకు వేలం పాటలో దక్కించు కున్నారు.ఈ నిమజ్జన కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు మరియు యువకులు, గ్రామస్తులు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల.

మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ మెయిన్ రోడ్ నందు బొల్లినేని శ్రీను మరియు గడిపూడి రామకృష్ణ కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన "నవయుగ రెస్టారెంట్" ను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, నర్రా గురవారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, బండ్ల బ్రదర్స్, పంగులూరి అంజయ్య, బొల్లినేని శ్రీను, గడిపూడి రామకృష్ణ పలువురు టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ ని నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు : కంభంపాటి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 14, పల్నాడు జిల్లా, మాచర్ల.

సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నేతన్నలకు 25కోట్ల రూ.లతో ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వటం జరిగిందని మాచర్ల టిడిపి సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. అలా హామీ ఇచ్చారో లేదో అధికారంలోకి వచ్చి వంద రోజులైనా కాకముందే ఇచ్చిన హామీ మేరకు నేతన్నలకు 25కోట్ల రూ.లతో ఆరోగ్య భీమా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కిందని అనిల్ చెప్పారు. అంతేకాకుండా ఏడాదికి నేతన్నల ఒక్కో కుటుంబానికి 2100రూ.లు ప్రీమియం కట్టాలని , దీంతో 1,22,644 చేనేత కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. దీంతో పాటు ఏడాదికి ఒక్కో కుటుంబానికి 10వేల రూ.ల వరకు ఉచిత ఓపిడి సేవలు అందుతాయని కంభంపాటి అనిల్ కుమార్ తెలిపారు.



## 5వ వార్డు చెన్నకేశవ కాలనీ లో ఘనంగా జరిగిన వినాయకుని నిమజ్జనం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 14. మాచర్ల పట్టణంలోని 5 వార్డు చెన్నకేశ కాలనీలో వినాయకుని విగ్రహ నిమజ్జన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని గ్రామ పుర వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు జరిపారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




## చిట్వేలి ప్రభుత్వ హాస్పిటల్ లో ఓపి సేవలు బంద్

చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 14అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండవలసిన సేవలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వైద్య సిబ్బంది రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓపి సేవలు నిలిపివేశారు అత్యవసర సేవలకు మాత్రం మినహాయింపు ఇస్తూ అందుబాటులో ఉండడం జరుగుతున్నది పీజీ వైద్య వీధిలో ఇన్సర్విస్ కోటాను తగ్గించడానికి నిరసిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పేలా వైద్యులు తెలిపారు ఆదివారం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లడం సోమవారం రోజున డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయానికి భారీ ర్యాలీ చేపడతామని అలాగే మంగళవారం ప్రభుత్వ సమస్యకు పరిష్కారం లభించినట్లయితే నిరవధిక నిరాహార దీక్షను ఉంటుందని ఆయన తెలియజేశారు ప్రభుత్వం తక్షణమే వైద్య సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం కనుగొనట్లయితే ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బంది పడవలసి వస్తుంది కాబట్టి తక్షణమే సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంతో డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అన్సారి సల్మా వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది





## ఏపీ ముతవల్లి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ షఫీ తరుపున మౌజాన్ లకు పేష్ ఇమామ్ లకు సహాయం

జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 14,

అనంతపురం పట్టణం అజాద్ ఫన్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమం లో ఆల్ హాజ్ కె.ఎం షకీల్ షఫీ గారి ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మసీదు ఇమాములు మరియు మౌజాన్లకు వాళ్ళ ఆర్థిక ఇబ్బందులకు గుర్తించి ప్రభుత్వము నుంచి వీరికి రావలసిన గౌరవ వేతనాలు ఆలస్యమైతున్నందున వారికి ఆర్థిక సహాయంగా తన వంతు బాధ్యతగా సుమారు ఐదు లక్షల రూపాయలకు పైగా ఇమాము, మౌజాన్లకు పంపిణీ చేయటం జరిగింది, అదేవిదంగా త్వరలో ప్రభుత్వానికి ఇమామ్, మౌజాన్ల సమస్యలు వారి సంక్షేమము గురించి నివేదిక సమర్పించి గౌరవనీయులు ఎన్.ఎం.డి ఫారుక్ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారుకూ తెలియజేసి వాళ్లకు తగిన జీవన భృతి మరియు సంక్షేమము ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలియజేసారు, అందుకు గాను మౌజాన్లు,పేష్ ఇమామ్ లు మరియు మత పెద్ద ఆల్ హాజ్ కె ఎం షకీల్ షఫీ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిప్యారు



## ముమ్మరంగా ముస్తామవుతున్న తెదేపా పార్టీ ఆఫీస్

లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్, 14 లక్కిరెడ్డిపల్లి మండలం రాయచోటి నియోజకవర్గం పరిధిలో ఉన్న మండలం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ ముస్తాబు చేస్తున్న. మండల యువకులు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో చక చక ముస్తాబోతున్న పనులు పరిశీలించిన ఎస్ఐ, రవీంద్రబాబు, సిఐ, కొండారెడ్డి నంది బోర్ వెల్స్ సురేష్ రెడ్డి, రెడ్డి కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, పర్యవేక్షణ చేయడం జరిగింది. మాట్లాడుతూ టౌన్ మిట్టమీద నుండి 100 బైకులు ర్యాలీ అలాగే 10,000 మందికి భోజనాలు అరేంజ్మెంట్ చేయడం జరిగింది .మండలంలో ఉన్న గ్రామాల కూటమి నాయకులు పిలుపునిస్తూ విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరుకీ పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మద్దిరేవుల తెదేపా నాయకులు కావలి ఆంజనేయులు, ప్రచార కార్యకర్త యనమల విశ్వనాథ్ , దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, మండల బీసీ నాయకులురౌతు శివ శంకర్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.




## ఫారిన్ బాడీతో ఇబ్బంది పడుతున్న బాలుడికి ప్రభుత్వ వైద్యశాలలో అరుదైన చికిత్స

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14 ( పామిడి )

అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికీ ఒక బాలుడు ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి రావడంతో నందకిషోర్ 10 సంవత్సరాలు బాలుడు గత 5 సంవత్సరాలనుండి నడుము క్రింది భాగంలో ఫారిన్ బాడీ సమస్యతో తీవ్రంగా బాధపడుతున్నాడు. దీంతో వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కమలాధర్ మరియు హెడ్ నర్సు శివకుమారి, థియేటర్ అసిస్టెంట్ అంజినప్ప, కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో సిఆర్ఎం ఎక్స్రే మిషన్ సహాయంతో చేయవలసిన ఖరీదైన శస్త్ర చికిత్సను తనదైన శైలిలో ఫారిన్ బాడీని తొలగించినారు. అందుకుగాను రోగి తరపు వారి బంధుమిత్రులు, ఆనందం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.14. గుడివాడ పట్టణ స్థానిక పవర్ బ్రిడ్జి కింద అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి చనిపోవడంతో అన్ని తామై అంత్రక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్

ఈ సందర్భంగా గుడివాడ పట్టణ సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ (Rk )మాట్లాడుతూ సమాజమే దేవాలయం గా భావిస్తూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఆకలితో ఉన్న అనార్థులకు ఆకలి తీర్చడమే కాకుండా అనాథ అంత్యక్రియలు కూడా చేయడం అదృష్టంగా భావిస్తున్నామని, అదేవిధంగా ఈరోజు గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో చనిపోవడంతో స్థానికులు సమాచారం అందజేయగా పోలీస్ వారికి సమాచారం అందజేసి అంతక్రియలు చేయడం జరిగింది అని తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో పోలీసు వారు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు

దయచేసి మానవత్వాన్ని బ్రతికించాలని గుడివాడ పట్నంలో అనాథలు గాని పిల్లలు లేకపోయినా వాళ్లే గాని ఎవరైనా ఉంటే అన్ని నేనే ఇలాంటి దాహం సంస్కారాలు చేస్తారని తెలియజేశారు, ఆ గుర్తుతెలియని వ్యక్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో శివ, చరణ్, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు

## భజరంగ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న సంతర్పణ.

### భక్తి శ్రద్ధలతో పూజాలు నిర్వహించిన గ్రామస్తులు.





గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14 మండలంలోని అన్నీ గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగన్నాధపురం గ్రామంలో భజరంగ్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కొందరు మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించారు. మట్టి వినాయకుడిని ప్రోత్సహిస్తూపర్యావరణ పరిరక్షణకు పాటుపాడుతున్నారు. గతంతో పోలిస్తే ఈసారి మట్టిగణపయ్యకు,ఈకో ఫ్రెండ్లీ గణపయ్యకు డిమాండ్ బాగానే పెరిగిందని రానున్న రోజుల్లో నియోజకవర్గం ప్రజలు అందరు కూడ కాలుష్య రహిత వినాయకుడిని ప్రతిష్ఠించి దేశంలోనే ఆదర్శంగా నివాలని అన్నారు.

అలాగే ప్రతి గ్రామంలోను వాడ వాడల వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని, తొమ్మిదవ రోజు వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా చేపడతామని తెలిపారు. అలాగే నిమజ్జనం వేడుకల్లో అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదాలు జరగకుండా యువత, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూత్‌సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ దుర్గబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం

గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14 అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఫోటోగ్రాఫర్ దుర్గాబాబు కుటుంబానికి అన్ని విధాల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అండగా నిలబడు తుందని గోకవరం మండల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంధం బుజ్జి అన్నారు. శనివారం మండలం లోని గంగంపాలెం గ్రామంలో కుటుంబాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి భార్య, కుమార్తె,కుమారుడు లకు ధైర్యం చెప్పారు. గోకవరం మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ వారు దుర్గ బాబు కుటుంబానికి 20,వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా గోకవరం మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్గౌరవఅధ్యక్షులు గంధం బుజ్జి మాట్లాడుతూ దుర్గబాబు ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ లో ట్రెజరర్ గా పని చేశారు. వారు ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కి చేసినటువంటి సేవలు మరువలేనివి అటువంటి వ్యక్తి మా మధ్య లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని దుర్గబాబు ఆత్మకు శాంతి కలగాలని అసోసియేషన్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు గంధం బుజ్జి, అధ్యక్షులు సన్నపు శాంతి బాబు, గౌరవ సలహాదారులు వంగలపూడి సూరిబాబు, సెక్రెటరీ లోవ రాజు, గంగాధర్, చీకట్ల రాజు, కొండపల్లి సతీష్, చిట్టిబాబు, కార్తికేయ, బాబి,రత్నం రాజు, మణికంఠ,చింటూ జాయ్,తేజ లోకేష్, శివ పలువురు మండల ఫోటోగ్రాఫర్స్ దుర్గ బాబు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వరద బాధితుల దగ్గరకు సహాయ నిధిని అందచేసిన పామిడి టీడీపీ కార్యకర్తలు



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14 ( పామిడి ) అనంతపురం జిల్లా పామిడి మండలం, గుంతకల్ నియోజకవర్గం, యమ్ యల్ ఏ గుమ్మనూరు జయరాం అధర్యంలో లో గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో పామిడి మండల స్థానిక నాయకుడు ఆర్ ఆర్ రమేష్.మరియు మండల సీనియర్ నాయకుల సహకారాలతో పామిడి మండలం నుంచి నిత్యావసర సరుకులు సుమారు ఆరు వందల క్వింటాళ్ల బియ్యంఅయిదు వందల కుటుంబాలకు సరిపడ నిత్య అవసర సరుకులు సేకరించి మూడు లారీ లలో వచ్చి విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియం నుంచి భట్టిప్రోలు మండలం పెదలంక్ గ్రామం.కొల్లూరు. పెసరలంక. వెల్లుటూరు. పెద్దలంక గ్రామాలకు కు బయలుదేరిన పామిడి మండల టిడిపి నాయకులు బియ్యము మరియు కందిపప్పు, వంట నూనెను అందజేశారు.మండల అధ్యక్షుడు బొమ్మ మోహన్ .ప్రధానకార్యర్శి పశువుల శ్రీరాములు వాల్మీకి సాధికార కార్యదర్శి ..కె సుంకప్ప నాయి బ్రాహ్మణ సాధికార జిల్లా కార్యదర్శి వెంకటరమణ, తిమ్మప్ప మరియు సీనియర్ నాయకులు. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారింది..!! గ్రామాల అభివృద్ధి బాట పట్టాయి...!!

### ముక్కా వారి చొరవతో మాధవరం పాడులో నూతన ఫోళ్లు, విద్యుత్ తీగలు...

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 14 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా,కోడూరు నియోజకవర్గంలోని మాధవరం పోడు గ్రామంలో దశాబ్దాల తరబడి మార్చవలసిన విద్యుత్ ఫోళ్లు,కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను గ్రామస్తుల అభ్యర్థన మేరకు చూసిన ముక్కా రూపానంద రెడ్డి వాటిని చూసి చెలించి, ఎక్కడైతే ప్రమాదకరంగా ఉన్నాయో అక్కడ నూతనంగా ఫోళ్లు ఏర్పాటు చేయమని, కొత్త విద్యుత్ తీగలు లాగమనిచెప్పడంతో స్పందించినవిద్యుత్ అధికారులు గ్రామంలోని ప్రమాదకరంగా ఉన్నచోటహుటాహుటిన విద్యుత్ పనులు ప్రారంభించిన ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు, మా గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో రూపానంద రెడ్డి ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లోనే నడుస్తున్నారని మాధవరం పోడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## నందివాడ మండలంలో వరద ముంపు బాధితులకు....

### మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నాం:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.
సెప్టెంబర్.14.

ముంపు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు పశు గ్రాసాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నందివాడ మండల పరిధిలోని వరద ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు మెరుగైన పరిహారం అందించేలా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వరద ప్రభావంతో ఏర్పడిన గడ్డి కొరత కారణంగా...మండలంలోనిపాడిరైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న 5.5 మెట్రిక్ టన్నుల పశుగ్రాస పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చినలింగాలగ్రామంలోశనివారంప్రారంభించారు.

ఈ సందర్భంగా పెద్ద లింగాల, చిన్న లింగాల, చేదుర్తిపాడు, ఓద్దుల మెరక, అరిపిరాల, ఇలపర్రు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు 220 పశుగ్రాస



బస్తాలను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. వరద ప్రభావంతో ప్రజలు సర్వం కోల్పోయారని, పశు వులకు గ్రాసం కొరత రాకుండా ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. గ్రామాల్లో వరద ప్రభావం తగ్గడం మంచి విషయమని..... వరద అనంతరం ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, తాతినేని మురళి, కలపాల భద్రరావు, గగ్గా రామారావు, నాగరాజు, కుంటం రాజు, దాసం రాంబాబు, యలమంచిలి సతీష్, కాకరాల సురేష్, అట్లూరి వెంకటరమణ , పశుసంవర్ధక శాఖ అధికారులు, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## మా బిడ్డలకు ఏంటి, ఈఎట్టి చాకిరి..! "మహాప్రభు కలెక్టర్ వారు" ...!!

**- చదువులు మాట దేవుడు ఎరుగు...!!గిరిజనులతో విద్యకు బదులు వెట్టిచాకిరి...!!**

**- అనంతరాజుపేట అంబేద్కర్ మినీ గురుకులం..!!**

**- ఇటువంటి తప్పులు, ఇంకెప్పుడూ జరగకుండా చూసుకుంటాము.. అంటున్న ఇంచార్జ్**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 14 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా,కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట గ్రామపంచాయతీ లో, మినీ గురుకులం కొన్ని నెలలుగా వంట మనుషులు లేకపోవడంతో పాఠశాలలోని విద్యార్థులను...!! వంటపని మనుషులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఉపాధ్యాయులు... ఎంతో కష్టపడి కూలి నాలి చేసి గిరిజనులైన ఆడపిల్లలు, కొద్దో గొప్ప అయినా చదివిద్దామనే ఉద్దేశంతో, ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ ప్రతిరోజు కూలికి వెళుతూ తన పిల్లలు ఆ కష్టం పడకూడదని ఎక్కడెక్కడ నుంచో ఎస్టి బాలికలను పాఠశాలలో చేర్పించు... మా పాప చదువుకుంటుంది అని వారి పని వారు చేసుకుంటుంటే,పాఠశాల వార్డెన్ మాత్రం వారిని



వంట మనుషులుగా, పని మనుషులుగా తీర్చిదిద్దుతూ ఉన్నా కూడా, పట్టించుకోని అధికారులు, వారం,వారం విసిటింగ్ అని, ఎస్టీ బాలికలఅభ్యున్నతికి,వారిఅభివృద్ధికితోడ్పడుతున్నావ ని ప్రగల్భాల్ పలుకుతూ చాలామంది అధికారులు పండగలకి, కొన్ని స్పెషల్ డేస్ కి అక్కడే సెలబ్రేట్ చేస్తూ ఉంటారు. అయితే అవన్నీ కూడా వారి అభివృద్ధికి కాదు కదా..!! వారు మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వట్లేదు. ఎవరైనా బయటికి చెబితే ప్రాణాలు తీస్తామని, ఎవరైతే బయటికి తెలియజేస్తారో వారిని స్కూల్ నుంచి పంపించి వేస్తామని, మేము చెప్పింది వేదం...?? అని పిల్లలని బానిసలుగా చేసి విద్యా బోధన చేయకుండా,పని భారం ఎక్కువ చూపించి పిల్లలను దేనికి పనికి రాకుండా చేస్తూ వారి భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఇది ఇప్పుడు కొత్తగా జరగడంలేదని, ఇదివరకే ఈ పాఠశాల మీద చాలా అభియోగాలు ఉన్నాయని, అధికారులను డబ్బుతో, మభ్య పెడుతూ వస్తున్నారని,గత శుక్రవారం వీఆర్వో తో కలిసి స్కూల్లో సందర్శించిన విలేకరులకు విస్తుపోయే నిజాలు తెలియడంతో పాటు స్కూలు హెచ్ఎం లేకపోవడంతో ఇన్చార్జి హెచ్ఎం ను వివరణ అడగ్గా... తప్పు జరిగింది.. ఇంకెప్పుడు ఇలా జరగకుండా చూస్తాం.. , ఈ విషయం పేపర్లో రాకుండా చూడాలని బ్రతిమలాడం కొస మెరుపు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల వార్డెన్ నుంచి పిల్లలను కాపాడి,త్వరితగతిన పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని దీనికి బాధ్యులైన ప్రతి ఒక్కరిని సస్పెండ్ చేయడమే కాకుండా తగిన శిక్ష వేయాలని, ఇటువంటివి ఇంకెప్పుడు తిరిగి మళ్లీ జరగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు...

## పద్మశాలి కుల బంధువులను ఆదుకోవడమే మన లక్ష్యం

### మహబూబాద్ జిల్లా పద్మశాలి సంగం అధ్యక్షుడు వేముల వెంకన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14:

మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లో ని రావిరాల గ్రామంలో వరద బాధితుల పద్మశాలి కుల బాంధవులను ఆదుకోవడమే తమ లక్ష్యం అని పద్మశాలి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ జిల్లా కోశాధికారి పెండెం రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు జిల్లా యువజన అధ్యక్షుడు దొంతు పురుషోత్తం అన్నారు మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధిత పద్మశాలి కుల బాంధవులకు సహాయ నిత్యవసర సరుకులను పంపిణీచేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామంలో వరద ఉధృతంతో రావడంతో వారి వారి ఇళ్లల్లో నీరు చేరి కనీసం నిత్యవసర వస్తువులు లేకుండా తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట కొన్ని కుటుంబాలలో ఉండడానికి ఇల్లు లేకుండా వరద వచ్చి ఎంతోమంది ఇబ్బందులకు గురయ్యారని అన్నారు అందులో ఎక్కువ పద్మశాలి కులస్తుల ఉండడం బాధాకరమని తెలిపారు ముఖ్యంగా ఈ పద్మశాలి కులస్తులు గ్రామాలలో చెరువు కట్ట దగ్గరే నివాసాలు ఉంటున్నారని ఏ వర్షా ప్రభావంతో ఎప్పుడు ఏమయ్యేది అర్థం కాని పరిస్థితిలో పద్మశాలి కులస్తులు ఉన్నారని అన్నారు అనుకోకుండా అర్ధరాత్రి ఉధృతంగా నీరు ఇండ్లలోకి వచ్చి



అతలాకుతలం చేసి అన్ని రకాలుగా నష్టం చేసిన వరదనీరుతో మన కుటుంబాలలోని కొన్ని ఇండ్లలో ద్విచక్ర వాహనం సైకిల్ ఆటోలు గొర్రెలు మేకలు, బర్లు, బియ్యం, ఉప్పులు పప్పులు నూనెలు ఇతర సామాన్లన్నీ కొట్టుకుపోయి కొంతమంది ఉండడానికి ఇల్లు లేకుండా నేలమట్టం అయ్యాయని అన్నారు ఇలాంటి సమయంలో బాధలో ఉన్న పద్మశాలి కులస్తులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నామని అన్నారు వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ పంపిస్తే ఎంతోమంది దయతలిచి ఫోన్ పే గూగుల్ పే కి తోచిన విధంగా సహాయం చేశారని అన్నారు వారికి మా జిల్లా మండల కమిటీ తరపున కృతజ్ఞతలు అని అన్నారు రానున్న రోజుల్లో పద్మశాలి కులస్తులను ఆదుకోడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా గౌరవాధ్యక్షులు కొండ బత్తుల



యాదగిరి పా ప జిల్లా అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నారాయణ బుదారపు శ్రీనివాస్ జిల్లా యువజన అధ్యక్షులు దొంతు పురుషోత్తం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ తొర్రూర్ మండల కార్యదర్శి కస్తూరి పులేందర్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు దొంతు నరేష్ జిల్లా యువజన సంఘం నాయకులు వేముల సాగర్

జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం ఈశ్వర్

జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి సోమయ్య జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శంకర్

తొర్రూరు మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు తొర్రూరు పట్టణ అధ్యక్షుడు రేగొండ వెంకటేశ్వర్లు తొర్రూర్ మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్ ఇనుగుర్తి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు శ్రీరామ్ సత్యనారాయణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఏకదంతుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్

### అతిధిగా ఆహ్వానించిన అంబేద్కర్ యువజన సంఘం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

మహబూబాబాద్ జిల్లాల్లో కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో శుక్రవారంగా గణపతి పండుగ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకదంతుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. దేశంలోనే అతిపెద్ద పండుగగా జరుపుకోనే పండగ గణపతి నవరాత్రి ఉత్సవాల పండుగ అని,తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అయురారొగ్యాలతో సిరి సంపదలతో సంపన్నులు కావాలని ఈ యొక్క గణనాథుని వేడుకున్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్..నాకు గణనాధుని సేవలో పాలుపంచుకునే ఇంత గొప్పటి అవకాశాన్నీ కల్పించిన తాళ్లపూసపల్లి అంబేద్కర్ యువజన




సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేసారు..

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు,నరేటి కొమురయ్య, సీనియర్ నాయకులు రాచర్ల రాములు, పెటేరు వెంకన్న, ఉప్పలయ్య ,కాలేరు వెంకన్న, మంద శ్రీనివాస్ గౌడ్ ,బండారి సత్యనారాయణ, శీలం యకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,యూత్‌నాయకులు,శ్రీనివాస్,వల్లాలరాజేందర్గౌడ్ ,అనిల్,శ్రావణ్ గౌడ్ ,వంశీ, సురేందర్, హైదర్, మునేష్,శ్రీనివాస్,రవికుమార్, అంబేద్కర్ యూత్ నాయకులుబారతలరవి,నగేష్,ప్రశాంత్,ప్రవీణ్, యకాన్న,సందీప్,సనత్,వెంకటేష్,బబ్లూ,డేవిడ్,మహిళలు,పాల్గొన్నారు.

# అబద్ధాల తప్పుడు కూతలు మానుకో ఒడితల సతీష్ కుమార్.

- తెలంగాణ ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా పాలన.
- నేడు కాంగ్రెస్ పార్టీలో అవకాశం కావాలని స్వచ్ఛందంగా ప్రతివారు సిద్ధంగా ఉన్నారు.



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్
(సతీష్ ఎర్రోళ్ల) సెప్టెంబర్ 14

హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్. ఇందిరమ్మ రాజ్యము అంటూ ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్ పాలన పై ధ్వజం. ఆరోపణలు చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షల అనుగుణంగా ప్రజా పాలన అంటే ప్రజల స్వేచ్ఛను టిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్లో బహిరంగంగా పత్రికా ముఖంగా బహిరంగంగా పోలీస్ అధికారులను విమర్శలు చేస్తూ మరియు ప్రభుత్వ క్యాబినెట్ సీఎం తప్పు చేయనిది చేసినట్లుగా నిత్య నిర్బంధంలో ఉన్నట్లు నీతి నిజాయితీ లేని మీ చేష్టలు ప్రజలు ప్రత్యక్షంగా మీడియా పత్రికల్లో చూస్తున్నారు ఇకనైనా మీ అబద్ధాలను తప్పుడు కూతలు మానుకోండి గత 9 సంవత్సరాల ఆరు నెలలు టిఆర్ఎస్ కెసిఆర్ పాలన ప్రజా వ్యతిరేక పాలన ప్రజలు తమ సమస్యలను చెప్పుకోలేని నిర్భాగ్య పరిస్థితి ప్రతిపక్షాలు అధికారులకు సమస్యలు తెలియపరచడానికి అవకాశం లేకుండా హౌస్ అరెస్టులతో నిత్యం పోలీస్ స్టేషన్లో ఇబ్బందులకు గురిచేసిన దీనిలో భాగస్వామ్యమైనటువంటి మీరు అరికపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నట్లు తెలియని స్థితిలో మీరు ఉన్నారు ఎందుకంటే గతంలో గెలిచినా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను బహిరంగంగా పశువుల సంతలో పశువుల్లాగా కొనుగోలు చేసి ప్రతిపక్ష పాత్ర లేకుండా నిర్వీర్యం చేసిన చరిత్ర మీది కాదా.నేడు కాంగ్రెస్ పార్టీలో అవకాశం కావాలని స్వచ్ఛందంగా ప్రతివారు సిద్ధంగా ఉన్నారు ఎందుకంటే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు ప్రజా పాలన అమలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు క్యాబినెట్ మినిస్టర్స్ పాలనలోప్రతివారుభాగస్వామ్యం కోరుకుంటున్నారు. కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు కవిత సతీష్ కుమార్ లను నమ్ముకుంటే మాకు రాజకీయ శూన్యం తప్పదని మీ సహచరులు మీ సహోదరులు మీ కుటుంబ బంధువులు కలిసి రావడం మీరు వ్యక్తులుగా మిగిలిపోవడం సీఎం రేవంత్ రెడ్డి పేరుకు గడగడలాడిపోతున్న మీ పరిస్థితి చూస్తుంటే ప్రతివారు నవ్వుకొక తప్పడం లేదు.హుస్నాబాద్ అసెంబ్లీ మాజీ శాసన సభ్యులుగా అభివృద్ధిని మరిచిపోయి ప్రజా సమస్యలు పట్టింపు చేయని మీరు.హుస్నాబాద్అసెంబ్లీశాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రావణా శాఖ అండ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నేడు హుస్నాబాద్ ప్రధాన కూడలి ఎల్కతుర్తి రూపురేఖలే మార్చుతున్నారు అభివృద్ధికి ముందు భాగంలో హుస్నాబాద్ నిలుస్తుంది.. బీసీ కుల గణన అసెంబ్లీలో తీర్మానం చేయించారు అలాగే గౌరవెల్లి ప్రాజెక్టుకు 437 కోట్ల రూపాయలు కేటాయింపు మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు మినిస్టర్ గా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు ప్రజా సంక్షేమానికి అనుగుణంగా సమయపాలన లేకుండా మార్నింగ్ మొదలుకుంటే అర్ధరాత్రి వరకు ప్రజలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరాంతర కృషి చేస్తున్న పొన్నం ప్రభాకర్ ద్వారా హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఒక ప్రత్యేకత సాధించింది అనేది ప్రతి తెలుగు ప్రజలు గుర్తించారు తెలంగాణలో హుస్నాబాద్ ప్రత్యేకత దిక్సూచి తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారు హుస్నాబాద్ ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.శనిగరపు వెంకటేష్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు స్వరూప జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

# ప్రభుత్వాలు మారిన పాలన తీరు మారదా?

**- ప్రజా పాలన ఏడవ గ్యారెంటీ అర్థమేమిటి?**
**- మణుగూరులో అరెస్టు చేసిన సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి,లక్ష్మణ్ ,నారాయణ రావు తదితరులను వెంటనే విడుదల చేయాలి!**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

మహబూబాబాద్ పట్టణ పరిధిలో కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం( సి ఎల్ సి ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణ రావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘం నాయకుల్ని మణుగూరుసమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని పిడి ఎస్ యుతెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు తీవ్రంగా ఖండించారు. ప్రజాపాలన అంటూ పౌరహక్కుల రక్షణను ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగలో తొక్కుతున్నదన్నారు. జిల్లా కేంద్రంలోని పిడి ఎస్ యు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకురాకుండాతొక్కిపెట్టడమే అవుతుందన్నారు. నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలని, కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసులు పక్కా పథకం ప్రకారం కాల్చి చంపడం వల్లనే నిజనిర్ధారణ బృందాన్ని, పత్రికల వారిని అనుమతించ కుండా, బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బృంధాన్ని అశ్వాపురం పోలీసు స్టేషన్లో నిర్బంధించారని అన్నారు. నిజనిర్ధారణ బృందాన్ని విడుదల చేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, వాస్తవాలను తెలుసుకొనుటకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారినా పాలన తీరు మారటం లేదనటానికి బూటకపు ఎన్కౌంటర్లు, అక్రమ నిర్బందాలే నిదర్శనమన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ప్రజాస్వామిక పాలన అనే ఏడవ గ్యారంటీ ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.

ఈసమావేశంలో విజయ్ సుష్మత్ దిలీప్ నితిన్ వివేక్ శివాజీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం.

జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణ 23వ వార్డు కామునికాంత లో శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్ రత్నపురం బలరాం కౌన్సిలర్ ఉదయగిరి విజయకుమార్ పాల్గొని గణనాథనికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ శివ గణేష్ యూత్ అసోసియేషన్ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ కులమత విబేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ ఆ గణనాధుని ఆశీస్సులతో ఈ వార్డు ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలనికోరుతూ గణేష్ నిమర్జనం శోభాయాత్రలో ప్రతిఒక్క భక్త భజన మండలి యూత్ సభ్యులందరూ పురపాలక సంఘానికి సహకరించాలని గణేష్ నిమజ్జనానికి కావలసిన మౌలిక వసతులన్నీ పురపాలక సంఘం తరపున ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు కూడా సహకరించాలని కోరుకుంటూ ఇంత పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమాన్ని విచ్చేసిన భక్తులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నక్కల ఆదినారాయణ గెద వినయ్ నక్కల జగదీష్ గోనె నవీన్ ప్రసాద్ పోకల నాగరాజు క్రాంతి హరికిషన్ నర్సింగ్ రావు అనిల్ మల్లేష్ సాయి శీను బాలకృష్ణ జ్ఞానేశ్వర్ విజయ్అమర్ సునీల్ భరత్ తదితరులు పాల్గొనడం జరిగింది.





# మదర్ డైరీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

# అభినందనలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గుడిపాటి మధుసూదన్ రెడ్డి నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు..

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ, శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.

కాగా గుడిపాటి మధుసూదన్ గారి తో పాటు మిగతా డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచి ఆరుగురిని డైరెక్టర్లుగా అత్యధిక మెజార్టీ గెలిపించుకొని ఈరోజు ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ గారిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీబీర్లఐలయ్య మాట్లాడుతూ. ఉమ్మడినల్లగొండ - రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు,అదేవిధంగా మదర్ డైరీ చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు,డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన ఐదు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు..

ఈఎన్నికలకుసహకరించినఉమ్మడినల్లగొండమంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీ గార్లకు,ఎమ్మెల్సీలకు,

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,మండల,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు, తదితరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా జాతీయ భాష దినోత్సవం

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

ఉట్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో జాతీయ హిందీ భాష దినోత్సవం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు

ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అరవింద్ మాట్లాడుతూ భాష దూరాన్ని తగ్గిస్తుంది జాతీయ భాష హిందీని అందరూ గౌరవించాలని ఆయన కోరారు

ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు



# మహాగణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం.

## - అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ వెంకటేశ్వరరావు.





జనసముద్రం న్యూస్, పినపాక, సెప్టెంబర్ 14.

ఏడూళ్ళ బయ్యారం గ్రామ పంచాయతీ సెంటర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఘన స్వాగతం పలికారు.

ఈ సంధర్భంగా అత్యంత భక్తశ్రద్ధలతో జరుపుతున్న గణేష్ ఉత్సవ కమిటీని అభినందించి మహాగణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రకృతి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు జీవించాలని కోరారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ఏడూళ్ళ బయ్యారం సీఐ వీ వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, వుడుముల లక్ష్మీ రెడ్డి, జీ.శ్రీనివాసరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుమ్మేటి సమ్మిరెడ్డి అంత్యక్రియలలో పాల్గొన్న మంత్రి పొన్నం.

## దగ్గరి ఆత్మీయన్ని కోల్పోయాను.





జనసముద్రంన్యూస్ జమ్మికుంట
(టౌన్) ప్రతినిధి: 14 సెప్టెంబర్

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఒక ప్రకటనలో కన్నీటి పర్యంతమయ్యారు.

కాంగ్రెస్ పార్టీకి వెన్నంటు ఉంటూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నాయకుడు.

తుమ్మేటి సమ్మిరెడ్డి తన ఆప్తమిత్రుడని మంత్రి పొన్నం అభివర్ణించారు. తుమ్మేటి సమ్మిరెడ్డి అకాల మరణంతో జమ్మికుంట పట్టణ ప్రజలు, అభిమానులు, సన్నిహితులు కన్నీటి రోదనలతో మునిగి పోయారు.

ఈ అంతిమ యాత్రలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జమ్మికుంట పట్టణపుర ప్రముఖులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్ మరియు డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్..

## జిల్లా పోలీస్ టీం వర్సెస్ డాక్టర్స్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

మహబూబాబాద్ జిల్లా లోని స్థానిక ఎన్టీఆర్ మైదానంలో పోలీస్ వర్సెస్ డాక్టర్స్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రారంభించారు.

టాస్ గెలిచిన పోలీస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు నిర్ణీత 15 ఓవర్లకు 5 వికెట్స్ కోల్పోయి 125 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన డాక్టర్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 9 వికెట్స్ ను కోల్పోయి 77 పరుగులు చేయడం తో పోలీస్ జట్టు విజయం సాధించింది.



# సీతారామాంజనేయ గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జనసముద్రం జిల్లా ప్రతినిధి:

శివ సీతారామాంజనేయ గణనాధుని దర్శించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు భువనగిరి మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు చికుల వెంకటేష్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు నోముల తరుణ్ మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు హరీష్ శ్రవణ్ శరత్ జగన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ కు స్టార్టర్ బిగింపు

జనసముద్రం న్యూస్ భీమారం:

భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ లో బోరు మోటర్ స్టార్టర్ కాలిపోవడంతో ఆ బోరు నుండి సుమారుగా 20 కుటుంబాలకు నీటి సరఫరా నిలిచిపోయింది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులు దృష్టికి తీసుకుపోవడంతో నూతన స్టార్టర్ ఏర్పాటు చేయడంతో మంచినీటి సరఫరా పునరు పునరుద్ధరించబడింది కాబట్టి ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భీమారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస శిక్షణ




బోనకాల్/మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్14:

మధిర మండల పరిధిలో కిష్టపురం లో గల మహాత్మా జ్యోతిరావు పూలే ఇంటర్మీడియట్ గురుకుల కళాశాల నందు విద్యార్థులు కు మేడ్చల్ మాజీ శాసనసభ్యులు కిచ్చేన లక్ష్మ రెడ్డి ఆర్థిక సహకారంతో వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో భాగంగా విద్యార్థులకు జీవిత లక్ష్యం,విశ్వ నాయకత్వ నైపుణ్యాలు, మానవతా విలువలు, తల్లి తండ్రులు, గురువుల గొప్పతనం, మెమరీ టెక్నిక్స్ వంటి పలు అంశాలు పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ దిండి సుధాకర్, మోటివేషనల్ స్పీకర్స్ కొట కిషోర్ బాబు, సురేంద్ర, జయపాల్, వరుణ్ కుమార్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాయామశాల విఘ్నేశ్వరుని వద్ద అన్నదానం



జనసముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి గంజ్ భజరంగ్ వ్యాయామశాల గణపతి మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తోట శ్రీధర్ ,గోరింకల శివశంకర్, రంగా కృష్ణమూర్తి, రమేష్,ముచ్చలసాయికిరణ్,అగ్రిఅవినాష్,నరహరి,గుర్రం కల రాహుల్, వాసా సాయి చేరన్, దినేష్, ప్రకాష్, చారి,దత్తుయాదవ్, రాహుల్, యూత్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాధ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద హనుమాన్ యూత్ సభ్యులునిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుపంజాలపెంటయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు దాతారి రవి,పంజాలసురేష్‌గౌడ్,బెండేప్రవీణ్,మంగలింగేష్,నెల్లూట్లశ్రీశైలం,టంటంరఘు,సామలవేణు,రొడ్డశ్రీనివాస్,గోరుకంటి నరేష్,పలుగుల రాజిరెడ్డి,కాసుల మహేష్ గౌడ్,యూత్‌కాంగ్రెస్‌రాళ్లబండినర్సింగ్,సంపత్,చందు, నరేష్,ప్రెస్ క్లబ్ సభ్యులు,రంగాపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనటం జరిగింది.

## 500 రూ ..కే గ్యాస్ సబ్సిడీ ధ్రువపత్రాల పంపిణీ ప్రారంభించిన 11వ వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్



కొత్తగూడెం జనసముద్రం న్యూస్ రిపోర్టర్,సెప్టెంబర్.14:

11వ వార్డులోని లబ్ధిదారులందరూ రేషన్ షాప్ నెంబర్ 17 ,18, 26 సంబంధించిన 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం మంజూరు పత్రాలను కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ పంపిణీ చేయడం జరిగింది. ఆర్ పి జానకి, ఆర్పి కావేరిలు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని వారి వద్ద నుండి ధ్రువపత్రాలు పొందాలని తెలుపుతున్నాను. గ్యాస్ సబ్సిడీ రానటువంటి వినియోగదారులు ఆ ధ్రువపత్రంలో ఉన్న గ్యాస్ సంబంధిత నెంబర్కు ఫోన్ చేసి దాని వివరాలు తెలుసుకొని 500 రూపాయలకె గ్యాస్ సబ్సిడీ పొందాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్రా ఆర్పీలు జానకి, కావేరి, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, వార్డు పెద్దలు చందర్, మూడు రమేష్, రాంప్రసాద్, తుత్తు, బాలు, శ్రీను మాస్, రాజేష్, సూర్య, భాస్కర్, రామకృష్ణ, వంశి, నిఖిల్, యుగేందర్, ఆయా మీనా, కొమరమ్మ, ఈశ్వరి మహిళలు వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

- జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు
- గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్




కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్

గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలియజేసారు.ఈ రోజు నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు.నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు,బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు.

## పార్లమెంట్ సభ్యత నమోదు సమీక్ష సమావేశం






జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో మద్ది నరసింహారెడ్డి గార్డెన్ లో జిల్లా అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్ గారి నేతృత్వంలో నిర్వహించిన భువనగిరి పార్లమెంటు స్థాయి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో పాల్గొన్న ముఖ్య అతిథి గౌరవనీయులు శాసనసభ్యులు సభ్యత్వ నమోదు ఇంచార్జ్ అభయ పాటేల్ గారు హాజరై మాట్లాడుతూ మండలాల వారికి ఇచ్చినటువంటి లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు కార్యకర్తలు నాయకులుబూతుస్థాయిలో సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొని అత్యధికగా సభ్యతాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర సభ్యత్వ ప్రముక్ రామచంద్ర రావు జిల్లా సభ్యత ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ గూడూరు నారాయణ రెడ్డి రాష్ట్ర సభ్యత కమిటీ సభ్యులు ధర్మ రావు పడాల శ్రీనివాస్ మొగులయ్య సభ్యత ప్రముఖు రాచకొండ కృష్ణ , సుర్వి లావణ్య , ఎస్ రంగారెడ్డి,కాదురిఅచ్చయ్యజిల్లాప్రధాన కార్యదర్శులు ఊట్కూర్ అశోక్ గౌడ్, చందా మహేందర్ గుప్తా, పట్టణఅధ్యక్షులు రత్నపురం బలరాం వివిధ మోర్చా అధ్యక్షులు వివిధ మండల అధ్యక్షులు మండల సభ్యత ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 14 జనసముద్రం జిల్లా ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17 వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్ లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రోజు యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరిశాసనసభ్యులుకుంభంఅనిల్‌కుమార్ రెడ్డి హాజరై గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు చెన్న స్వాతి మహేష్ , వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్ , మండల పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ , ఎలిమినేటి కృష్ణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , కౌన్సిలర్లు ఈరపాక నరసింహ , కైరంకోండ వెంకటేశం , సలావుద్దీన్ , వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ , పచ్చల హేమలత జగన్మోహన్ , పడిగెల రేణుక ప్రదీప్ , నాయకులు పోలిశెట్టి అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలకు పైగా వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తుల కోసం మార్కెట్ యార్డ్ గంజ్ ఏరియాలో గణములకు అధిపతి అయిన మహాగణపతిని ప్రతిష్టించి , హెూమాలు , యజ్ఞలు , అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇలా అనేక రకాల భగవంతుని కార్యాలు ఆనాటి సంఘం పెద్ద మనుషుల ఆశీర్వాదంతో నేటి తరం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలలో ఆధ్యాత్మిక భక్తి భావనలను పెంపొందిస్తున్నట్లు స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించిన స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. గణపతి ప్రతిష్ట రోజు నుండి మొదలుకొని నిమజ్జన శోభాయాత్ర వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరపడం , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను చేపట్టాలని సంఘం సభ్యులను కోరారు. వివేకానంద యువజన సంఘం పసుపునూరి మనోహర్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం , యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం , జూలూరి కిరణ్ , ఎడవెల్లి నవీన్ కుమార్ , మంచు కంటి రవికుమార్ , కూరెళ్ళ విశ్వం , మంచ్యాల రమేష్ , బాదం వెంకటేశ్వర్లు , ఇమ్మడి నరేష్ , లెంకలపల్లి శ్రీధర్ , పత్తి హరి శంకర్ , రాజశేఖర్ , ఉదయ్ కుమార్ , వెంకటయ్య గంజ్ ఏరియ వ్యాపారస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వివేకానంద యువజన సంఘం సభ్యులు.

## మండలంలోని ప్రతి గ్రామం నెత్తురుతో తడిచిందే

- ప్రతి కుటుంబానికి పోరాటం తో ప్రత్యక్ష సంబందం ఉంది.
- బోనకల్ మండలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలో
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు .
- ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు
- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్.
- ఏడుగురు అమరవీరులను ఒకే చితిపై దహనం చేశారు
- సిపిఎం రాష్ట్ర సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు .



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 14:

తెలంగాణా రాష్ట్రంలో నే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా బోనకల్ మండలానికి ఒక ప్రత్యేకమైన స్తానం ఉందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. గోవిందపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ వారోత్సవాలో సభా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధ్యక్షతన జరిగింది. సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... అక్షరం ముక్క రాని వాళ్ళను , నాగలి పట్టి దున్నటం తప్ప మరొకటి తెలియని వాళ్ళ ను, బాంఛాన్ నీ కాళు ్ళ మొక్కుతా దొరా అని అనే అమాయకులను, గోచి వేసుకొని పాలేగాళ్లను, అనునిత్యం దోపిడీకి గురవుతున్న మహిళలను ఏకం చేసి ఒడిశాలను, బల్లెలను , కారపు ముంతల ఆయుధాలుగా చేసి రజాకార్ల కు , జమీందార్లకు , జాగిరిదార్లకు, నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా కమ్యునిస్టు పార్టీ, ఆంధ్రమహాసభ చేసిన మహత్తర పోరాటంమే తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటమన్నారు. ఆ పోరాటంలో నాటి వరంగల్ జిల్లాకు ఎనలేని పేరుందనీ , అదే సమయంలో మధిర తాలుకా పోరాటాల్లో జిల్లాలోనే ముందంజలో ఉందన్నారు. మధిర తాలూకాకు చెందిన నల్లమల గిరి ప్రసాద్ దళ కమాండర్ గా పనిచేసి ప్రజల మన్నాలు పొందారున్నారు. ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేసే భారత కమ్యూనిస్టు పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయనకు తుపాకి తోట వలన శరీరంలో మచ్చ తప్ప జీవితంలో ఎటువంటి మార్పులేని నాయకుడు అన్నారు. నాటి మధిర తాలుకాలో అంతరభాగంగా ఉన్నా ప్రస్తుత బోనకల్ మండలానికి తెలంగాణా సాయుధ పోరాట ఉద్యమానికి విడదియ్యారని భంధం ఉందన్నారు. మండలంలోని ప్రతి గ్రామం తెలంగాణా సాయుధ పోరాట వీరుల రక్తంతో తడిచిందే. మండలంలోని ప్రతి కుటుంబానికి పోరాట చరిత్ర తో ప్రత్యక్ష, పరోక్షంగా సంభందం ఉంటుందన్నారు. ఈ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన పోరాట వీరుల జ్ఞాపక స్థూపాలు ఎర్ర రంగులో మనకు దర్శనం ఇస్తాయన్నారు.

ఇప్పటికి ఆ పోరాట పటిమను కొనసాగిస్తున్నా ప్రజలు

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ బోనకల్ బోనకల్ మండలం చిరునోముల కు చెందిన సాయుధ పోరాట యోధుడు రావేళ్ళ జానకి రామయ్య వరంగల్ జిల్లా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు గా , కమ్మునిస్టు పార్టీ కార్యదర్శి గా వ్యహరించాడరాన్నారు. ఇతని నాయకత్వం లో గోవిదాపురం, చిరునోముల, చొప్పకట్ల పాలెం, లక్ష్మీ పురం , టూటికుంట్ల, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, సీతానగరం, రామన్నపేట , ఆళ్లపాడు , బోనకల్ బ్రహ్మణపల్లి, పొద్దుటూరు గ్రామాల్లోని యువత ఉద్యమ కారులగా తీర్చుదిద్దబడ్డారని ఆయన గుర్తు చేశారు. గోవిందపురం గ్రామానికి చెందిన చుండూరు నరసింహయ్య దళ కమాండర్ గా పనిచేసి అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారని ఆయన గుర్తు చేశారు. పగలనక, రేయన కట్టు బానిసలుగా పని చేయించుకొని కనీసం పెట్టేడు అన్నం పెట్టడానికి కూడా నానా చిత్రహింసలకు గురిచేస్తున్న భూస్వాములు, జమీదరుల ఆగడాలను వ్యతిరేకంగా యువతలో చైతన్యాన్ని నింపి పోరాటం వైపు మల్లించడంలో రావేళ్ళ జానకి రామయ్య కీలక పాత్ర పోషించాడన్నారు. ఇప్పటికీ బోనకల్లు మండలంలోని గ్రామాలుఆపోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్నాయన్నారు.

**ఏడుగురిని ఒకే చితిపై దహన ఖాండ**

**సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు**

రైతాంగ సాయుధ పోరాట యోధుల ఆచూకీ తెలపాలని గ్రామాల్లోని అమాయక ప్రజలను, ఇష్టం వచ్చినట్లు కొట్టుకుంటూ , ఆడవారిని అవమాన పరుస్తూ , దళాలతో సంభంధం ఉంది ఆచూకీ చెప్పని వారికి గుండు కొట్టించి గాడిదా మీద ఉరేగించిన సందర్భాలు కోకొల్లలు, 1948 ఫిబ్రవరిలో మధిర తాలుకాలో నిజాం సైన్యం, రాజకార్ మూకలతొ పాటు యూనియన్ సేనలు ఉమ్మడిగా రైతాంగ పోరాట వీరులను గాలిస్తూ గోవిందాపురం గ్రామ సరిహద్దులు అయిన ప్రొద్దుటూరు, రేపల్లె వాడా, ఆళ్లపాడు, పెద్దబీరవల్లి ,గార్లపాడు, లక్ష్మీ పురం , వల్లపురం గ్రామాల్లో జల్లెడ పడుతూ అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ,నానా అరాచకాలు చేస్తూ వచ్చాయన్నారు . కానీ ప్రజల్లో ఏ ఒక్కరు కూడా దళాల జాడ చెప్పకపోవడంతో విసుగు చెంది , యూనియన్ సేదలు మీ దళనాయకులు మాకు దొరికారని వారిని చంపి వేసామని చెప్పి ఏడుగురు వ్యక్తులను వివిధ ప్రాంతాలలో చంపి గోవిందపురం తీసుకువచ్చారని ఆయన గుర్తు చేశారు. 1948 ఫిబ్రవరి 10 వ తేదీన ఆళ్లపాడు కు చెందిన యాలమంద చంద్రయ్య, మందా అచ్చయ్య, వల్లపురం కు చెందిన మద్ది రాములు, గొర్రెముచ్చు అజరయ్య, గోవిందాపురం కు చెందిన కొత్తపల్లి కృష్ణమూర్తి , తమ్మరపు వెంకట కోటయ్య, రేపల్లెవాడకు చెందిన తమ్మినేని బుచ్చయ్య, సామినేని గోపయ్య, మదుపల్లి వారస్వామి లను అచ్చగావించారన్నారు. అదే సమయంలో గోవిందాపురం పరిసిర ప్రాంతాల్లోకి తీసుకురాగా తమ్మరపు వెంకట కోటయ్య, సైన్యం కళు ్ళ కప్పి తప్పించుకోగా ,కొత్తపల్లి కృష్ణమూర్తి చిన్నవాడని వదిలెయ్యటతో బయటబడి గ్రామపజలకు సమాచారాన్ని అందించటం తో నాలుగు గ్రామాల ప్రజలు సుమారు 500 మంది చూస్తుండగా మిగిలిన ఏడుగురు వీరులను మంగలి గుట్టపై ఒకే చితిపై ఆ ఏడుగురు వీరులను కాల్చడం జరిగిందన్నారు. రైతాంగ సాయుధ పోరాటం ఎక్కువగా ఉన్న గోవిందాపురం , పరిసిర గ్రామాల మనోధైర్యం దెబ్బతిందని బావించి ఇంతటి ఘాతుకానికి వారు వడిగట్టారన్నారు . ఈ ఘటన చూసిన ప్రజలు బయపడక పోగా వారి పోరాటాన్ని మరి ఉధృతం చేసి పోలీసులపై తిరుగబడటంతో పోలీసులు పారిపోయారని ఆయన తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్ర బాబు, అజ్మీర రామ్మూర్తి , ఏపూరి లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహ రావు , పోటు కళావతి , తాటి వెంకటేశ్వరరావు , సిహెచ్ సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, పగడాల మల్లేష్ , జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ , తూము రోషన్ కుమార్, తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, పగిడిపల్లి ఏసు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోదు శ్రవణ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికల రామకృష్ణ , ప్రజానాట్యమండలి నాయకులు దాసరి రాము. సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఏడు నూతల లక్ష్మణరావు ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు, పొన్నం రాంబాబు, సీనియర్ నాయకులు ఉమ్మినేని కోటయ్య , కళ్యాణపు బుచ్చయ్య , ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల నిఖిల్, శివ, వంశి , ప్రతాప్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రమాదేవి ఇంటిని సందర్శించిన ఎస్సీ ఎస్టీ లి బీసీ మైనార్టీలి అధ్యక్షుడు :బాబు

జనసముద్రం న్యూస్ జమ్మికుంట ( టౌన్) ప్రతినిధి :14 సెప్టెంబర్

రమాదేవి ఇంటిని సందర్శించిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులు. రమాదేవి ఇంటిని సందర్శించి వారికి గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి అన్యాయాన్ని ఆయా ప్రాంతంలో జరిగినటువంటి సంఘటనలు వారి ఇంటినిఆక్రమింపచేయాలని చూస్తున్న ఒంటల సుమా ఒంటెల సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు వాళ్ళ రమాదేవి ఇంటిపై చేసిన అక్రమ నిర్మాణాలు దౌర్జన్యాలు గత రెండు సంవత్సరాల క్రితం వారి ఇంటి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చట్ట విరుద్ధంగా పేలుళ్ల జరిపి ఆ పేలుళ్ల పై అధికారులు వారిని విచారించి గా సాక్షాన్ని నమోదు చేసుకున్నారు.

వారు సాక్షాన్ని అధికారులకు పూర్తి వివరాలతో వివరించడం జరిగింది. అందుకుగాను అతను కక్ష సాధింపు చర్యలో భాగంగా ఆ ఇంటిని కాళీ చేయాలని తనకు మాత్రమే మీ ఇంటి నీ అమ్మాలని ఇంటిలో కొంత భాగం నాకు రావాల్సి ఉందని అనేక విధాలుగా వారి మనుష లు ఇంటికొచ్చి రమాదేవి కుటుంబ సభ్యులను వేధింపులకు బెదిరింపులకు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు వారు స్థానిక పోలీస్ అధికారులతో పాటుఉన్నతాధికారులకు జిల్లా పోలీస్ అధికారులకు జిల్లా కలెక్టర్ తో పాటు గవర్నర్ అన్ని శాఖల కార్యదర్శిలకు కూడా ఫిర్యాదు చేయడము విన్నపించడంతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలని అన్ని శాఖల అధికారులను అనేక పర్యాయలు కోరడం జరిగింది. అయినప్పటికీని అతని అగైత్యాలు కొనసాగిస్తూ గత నెల ఆగస్టు 9వ తేదీన ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణరెడ్డి కొంత మంది మహిళలు కొంత పోలీసులు మరియు వారు అనుచరులు వారి ఇంటి లోకి ప్రవేశించి దౌర్జన్యం చేసి రమాదేవిని వారి కుటుంబ సభ్యులను గాయపరిచిఇంటిలోఉన్నటు వంటి విలువైనటువంటి



వస్తువులనుమరియుదస్తావేజులను విలువైనటువంటి పత్రాలను ఎత్తుకెలడం జరిగింది. అంతేకాకుండా వారి ఇంటి ఆవరణంలో వస్తువులను ధ్వంసం చేసి మారణాయుధులతో బెదిరిస్తూ మేము కోరినట్టుగా నడవాలని లేనిపక్షంలో మీరు మీ అంతు చూస్తామని హెచ్చరిక చేయడంతో వారి కుటుంబ సభ్యులు ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని బతుకు జీవుడా అంటూ బయటపడ్డారు. అందరు చూస్తుండగానే బహిరంగంగానే బయటికి రా రా లంజా కొడుకుల్లారా సావ దెంగుతా అని అంటూ నినాదించుకొంటూ బహిరంగంగా హెచ్చరికలు చేస్తూ నానా విధాలుగా బూతులు తిడుతూ తన అనుచరుల గణంతో యుద్ధ వాతావరణం తరిపించడం జరిగింది. అదే రోజు స్థానిక ఏసిపి అధికారులకు, కమిషనర్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికిని మరుసాటీ రోజు విచారణ నిమిత్తం ఆయా ప్రాంతాన్ని పరిశీలించి వాళ్ళ ఇంటిలో జరిగిన నష్టాన్ని చెట్లను కొట్టివేసిన తీరును వారి ఇంటి హద్దులను చెరిపివేసిన తీరును వారి ఇంటి పై దౌర్జన్యం చేసిన తీరును అక్రమాలను అన్నింటిని పరిశీలించి త్రీ టౌన్ సి ఐ జాన్ రెడ్డి టౌన్ ఏసీబీ నరేందర్ వారి సిబ్బందితో పాటు మరిన్ని శాఖల అధికారులు ఆయా ప్రాంతాన్ని పరిశీలించి వెళ్ళటం జరిగింది. నేటికి అతని పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఏ యొక్క అధికారి కూడా బహిరంగ చెప్పకపోవడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత వారు నిజ నిర్ధారణ కమిటీలో భాగంగా కొంతమంది న్యాయవాదులు మానవ హక్కుల నేతలు మహిళా సంఘాలు కుల సంఘాలతో పాటు వివిధ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు పాటు అనేకమంది వారి ఇంటిని పరిశీలించి ఆయా సంఘటనల పై ప్రజాస్వామ్య దేశంలో రమాదేవి కుటుంబ సభ్యులకు హక్కులను కాలరాయడం జరిగిందని అనేక సందర్భాల్లో తెలియపరుస్తూ జిల్లా యంత్రాంగాన్ని విన్నవించుకుంటూ వారిపై వెంటనే చర్య తీసుకోవాలని వారి పై ఎఫ్ఐర్ నమోదు చేసి అరెస్టు చేయాలని అనేకులు కోరినప్పటికీ నేటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల పక్షపాత వైఖరికి నిదర్శనం అని మైనార్టీ అధ్యక్షుడు కె బాబు గారు మాట్లాడుతూ తెలియపరచడం జరిగింది. సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రమాదేవి కుటుంబం పై జరుగుతున్నటువంటి దాడులను వారి కుటుంబానికి ప్రాణహాని ఉందని గతంలో జిల్లా కలెక్టర్ తో పాటు గవర్నర్ కూడా అనేక పర్యాయతలు ఫిర్యాదు చేసినప్పటికీని అధికారులు నిర్లక్ష్యంగా బాధ్యతహితంగా పక్షపాతంగా వివరించడం వల్లనే ఆగస్టు 9వ తేదీన వారి ఇంటి పై హత్యాయత్నానికి ప్రయత్నించడం జరిగిందని వీటన్నింటికీ కారణం అధికారుల నిర్లక్ష్య వైఖరి అని వారి యొక్క పక్షపాత వైఖరి అని చెబుతూ వివరించడం జరిగింది. వీరితో పాటు మైనార్టీ సభ్యులు తదితరులు పాల్గొని ధైర్యంగా ఉండాలని మీ వెంట మా సంఘాలు అన్ని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సంఘం సభ్యులు చెప్పడం జరిగింది. భవిష్యత్తులో ఒంటెల సుమా ఒంటెల సత్యనారాయణ రెడ్డి మరియు వారి అనుచరులు పోలీసుల పై గవర్నర్ కలిసి త్వరలోనే ఫిర్యాదు చేయనున్నట్టు బాబు వెంకటేశ్వర్లు తెలియపరచడం జరిగింది.

# పౌరహక్కుల నాయకుల అరెస్టు అప్రజాస్వామికం : వల్లేపోగు వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్,పినపాక, సెప్టెంబర్ 14.

పౌరహక్కుల సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లేపోగు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పినపాక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 5న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లో జరిగినటువంటి భారీ ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై, రాష్ట్ర పౌర హక్కుల సంఘం నాయకులు శనివారం ఉదయం కరకగూడెం బయలుదేరి వెళుతుండగా మణుగూరులో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అశ్వాపురం స్టేషన్ తరలించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.



భారత రాజ్యాంగంలో కల్పించిన పౌర హక్కులను హరించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

# యాదాద్రి శ్రీవారికి శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.14) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో శనివారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి,అమ్మవార్ల సహస్రనామ పఠనాలతో అర్చక బృందం,వేద పండితులు వివిధ రకాల పూలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం సుమారు రెండు గంటల పాటు లక్ష పుష్పార్చన పూజా పర్వాలు కొనసాగాయి. ఇందులో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# వైభవంగా యాదాద్రి స్వామివారి నిత్య కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.14) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో శనివారం నిత్య కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఉత్సవ మండపంలో సుదర్శన నరసింహ హోమం అనంతరం వేద మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాల మధ్య ఆగమశాస్త్ర రీతిలో లక్ష్మీ నరసింహుని నిత్య కళ్యాణంజరిపారు. మొదటగావిశ్వక్సేనఆరాధన,రక్షాబంధనం,మాంగల్యధారణ,తలంబ్రాలునేత్రపర్వంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



మొక్కులు చెల్లించుకున్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న గణనాథునికి పూజలు చేసిన తహసిల్దార్

(ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 14

జన్నారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘననాధునికి జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఆయన ఆర్యవైశ్య సంఘం వినాయక మండపాన్ని సందర్శించారు. అనంతరంఆమండపం లోని గణనాధునికి వివిధ పూజలు చేశారు.



ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న గోలి నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14, భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి: జనసముద్రంన్యూస్ బీబీనగర్ పట్టణంలోని శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పొట్ట శరత్,శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొనటం జరిగింది.

# గణేషుని వద్ద ఘనంగా కుంకుమ పూజలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి పట్టణంలోని గణేశ్ నగర్ లో గల గణేషుని వద్ద శనివారం రోజున కుంకుమపూజ కార్యక్రమం నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొక్కుల రాంమోహన్ కొక్కుల రాంచంద్రం గౌడ లక్ష్మయ్య బాలి చంద్రమౌళి



స్థానిక మహిళలగు చెటిపెల్లి అంజలి కొక్కుల మమత మంజుల సిలగాని లలిత గౌడ భారతి లక్ష్మీ వసంత కస్తూరి తనూజ అనుమల్ల ప్రమీల రమ తదితరులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



సెప్టెంబర్ 14 (జన సముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల పరిధిలోని వర్కాలా గ్రామానికి చెందిన పేర్ల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2007-08 పదవ తరగతి బ్యాచికి చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.53వేలును సేకరించి భార్యకు అందజేశారు..

ఆ నగదుతో పాటు ఒక స్నేహితుడు చెన్నపాక నరేష్ సిఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ....మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్నేహితుని ఇద్దరు పిల్లల పదవ తరగతి వరకు పూర్తి చదువు బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు

# సనాతన సాంప్రదాయాలను కాపాడుకోవాలి - మాంటిస్సోరి స్కూల్ లో ఘనంగా ఓనం వేడుకలు


జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 14) హుజురాబాద్.



సనాతన భారతీయ సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందనిమాంటిస్సోరిప్రధానోపాధ్యాయురాలుగీతాషాజు అన్నారు.

శనివారం పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓణం పండుగ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఓణం దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగని, మలయాళీ కాల గమనములో క్యాలెండర్ మొదటి నెల చింగంలో ఆగస్టు , సెప్టెంబర్ నెలలో వస్తుందని తెలిపారు. ఈ పండుగ రోజున మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి వస్తాడని కేరళ ప్రజలు నమ్ముతారని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలు స్నేహభావంతో జరుపుకుంటారని తెలిపారు. ఓణం పండుగ సందర్భంగాపాఠశాలలోచక్కనిపువ్వులమాలలు,కైకొట్టికలినృత్యములు,ఉపాధ్యాయులకేరళసాంప్రదాయవస్త్రధారణఎంతగానో విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ షాజు థామస్,నూకల శ్రీనివాసరావు,గంద్ర సుధాకర్ రెడ్డి, డాక్టర్ సుధాకర్,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాబూనాయక్ తండాలో మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ దారావత్ రెడ్డి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

మానుకోట జిల్లా సత్య లయన్స్ ఐ హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, సీతారామ్ మెమోరియల్ హాస్పిటల్, శ్రీ విజయ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని బాబునాయక్ తండ, సాక్రియ తండా, పత్తిపాక, వినాయక తండా, మంగళి కాలనీ, వెంకటేశ్వర బజార్, మానుకోట టౌన్ ప్రజలకు అందుబాటులో ఉచిత కంటి పరీక్షలు,చిన్న పిల్లల వైద్యులు మెడికల్ క్యాంపు ఎండీ జనరల్ డాక్టర్స్ చే బాబునాయక్ తండా ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రజలందరూ పెద్ద సంఖ్యలో వచ్చి, శ్రీ సత్య లయన్స్ ఐ హాస్పిటల్, శ్రీ విజయ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ వారు నిర్వహించే మెడికల్ క్యాంపు, ఉచిత కంటి పరీక్ష నిర్వహిస్తున్నా ఈ మెడికల్ క్యాంప్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని, విజయవంతం చేయగలరు. అని డాక్టర్ రెడ్డి నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# గణేష్ మండపంలో పూజలు నిర్వహించిన సిఎస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్.14,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం అరూరు గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ నిమండపాన్నిసందర్శించి స్వామివారికి



ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిఎస్ రెడ్డి. అనంతరం నిర్వాహకులు సిఎస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంకరబోర్డు కాలనిలో దృశ్యంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుని ప్రతిష్టించడం జరిగింది



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు కాలనిలో దృశ్యంత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశుని ప్రతిష్టించడం జరిగింది ,7వరోజు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఫ్రూట్శంకర్విచ్చేసిఅన్నదానాన్నిప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కంకరబోర్డు కాలనిలో యువజన సంఘ నాయకులు గణనాయకుడికి ప్రతి రోజు ఎంతో భక్తి శ్రద్దాలతో పూజలు నిర్వహిస్తూ అన్నదనకార్యక్రమంనిర్వహించడంఎంతోఅభినందనియమని,బావి తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియచేస్తూ,వినాయకఉత్సవాలద్వారాఐక్యతను చాటడం గొప్ప విషయమని కొనియాడారు

# విష జ్వరాల నివారణకు ఇంటింటి సర్వే చేపట్టాలి: ఖానాపూర్ మండల వాసులు గ్రామ ప్రజలు

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 14

ఖానాపూర్ పట్టణంలో విష జ్వరాల నియంత్రణకు ఫీవర్ సర్వే ను చేపట్టాలని పట్టణ గ్రామ ప్రజలు కోరుతున్నారు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో ప్రజలు డెంగ్యూ టైఫాయిడ్మలేరియాలాంటివ్యాధులతో బాధపడుతున్నారు వారిలో చాలామంది నిరుపేదలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు అధికారులు స్పందించి ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టి మందులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని పట్టణ గ్రామ ప్రజలు కోరుతున్నారు



# కొత్తగా నిర్మించిన కంట్రోల్ రూమ్, ఉమెన్ గార్డ్ రూమ్ లను మరియు సెల్యూటింగ్ బేస్ లను ప్రారంభించారు.



మల్కాజ్గిరి,జనసముద్రం న్యూస్ 14: రాచకొండ కమిషనర్ జి .సుధీర్ బాబు. ఐపిఎస్ అంబర్ పేట లోని సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో కొత్తగా నిర్మించిన కంట్రోల్ రూమ్, ఉమెన్ గార్డ్ రూమ్ లను మరియు సెల్యూటింగ్ బేస్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో ఏఆర్ విభాగం ఎంతో సమర్థవంతంగా, సాహసోపేతంగా సంఘవిద్రోహ శక్తులను ఎదుర్కోవడంలో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్స్ మరియు విభాగాల డి సి పి అధికారులు మరియు ఏ. ఆర్. అడిషన్‌డి సి పి లు శ్రీ. శ్యామ్ సుందర్, వెంకటరెడ్డి, వినోద్ కుమార్ మరియు ఏసీపీ లు శ్రీ.ఇమ్మానువల్, మహేశ్వర్,శైలేష్,సురేష్, మరియు ఆర్ఐ లు ఆర్ఎస్ఐ లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## - హిందూ ఉత్సవ సమితి

చొప్పదండి(జనసముద్రం న్యూస్): ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ కోరారు. నేడు చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే సోమవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందన్నారు. హిందూ సమైఖ్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు యువత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునీందర్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దండె సత్యానందం, చెట్టిపెల్లి కిషన్, దండె మహేష్, చల్ల అనూష్, రొడ్డవేని రాజు, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, కొక్కుల ప్రణీత్, మామిడాల రమణ, పంజాల గంగయ్య, ఇప్పనపెల్లి కొమురయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వాహన నిర్మాణంలో యువకుడి సరికొత్త ప్రతిభ

**- రెండు గంటలు చార్జింగ్ పెడితే 80 కిలోమీటర్లు.**
**- ఉన్నత విద్య అభ్యసించిన మెకానిక్ గా రాణింపు.**

జనసముద్రం న్యూస్, కరకగూడెం, సెప్టెంబర్ 14. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ,కరకగూడెం మండలానికి చెందిన ఒక నిరుద్యోగి ఉన్నత విద్యను అభ్యసించిన కూడా ఉద్యోగ అవకాశాలు కనిపించకపోవడంతో పెట్రోల్ డీజిల్ వాహనాల సరసన బ్యాటరీ చార్జింగ్ తొ నడిచే వాహనాల పరంపర కొనసాగుతుండంతో మండల కేంద్రంలో సాధారణ మెకానిక్ గా రాణిస్తున్న ఆ యువకుడు బ్యాటరీతో ద్విచక్ర వాహనాన్ని తయారుచేసి అబ్బుపరుస్తున్నాడు. కరకగూడెం మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి మోహంత్ బిటెక్ ఉన్నత విద్య చదివి సరైన అవకాశాలు లేక స్థానికంగా మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు .ఈ క్రమంలోనే పాత మోడల్ టూవీలర్ వాహనాలకు బ్యాటరీ తో నడిచే విధానాన్ని తయారుచేసి




ప్రయోగాత్మకంగా వాహనాన్ని నడిపించి పలువురిని అబ్బురపరుస్తున్నారు స్వయం శక్తితో కొద్ది రోజుల్లోనే తయారు చేయగా కేవలం 25 వేల రూపాయల వ్యయంతో వాహన మైలేజ్ ని పరీక్షించాడు. రెండు గంటల ఛార్జింగ్ వ్యవధిలోనే 80 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుందని, మరిన్ని అవకాశాలు కల్పిస్తే నైపుణ్యంతో ఇంకా అద్భుతమైన ఆవిష్కరణలుచేయగలననియువకుడుతెలియజేశాడు. నూతనఆవిష్కరణలతోప్రజలమనసులనుగెలుచుకున్న యువకుడ్ని పలువురు అభినందించారు. ప్రతిరోజు కొద్ది దూరం ప్రయాణించే వారికి ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ యువకుడు తెలియజేశాడు. చార్జింగ్ వాహనాలు కొనాలంటే లక్షల్లో ఉండడం చేత అతి తక్కువ ఖర్చులో ఇలాంటి వాహనాలు కావాలంటే తాను తయారుచేసి ఇవ్వగలనని అంటున్నాడు.

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ ప్రశంస:**

ఇలాంటి అద్భుతమైన ఆవిష్కరణలు చేసేటి యువకుడు మన మారుమూల మండలంలో ఉండడం ఎంతో ఆనందంగా ఉందని అతని కృషి ఫలితంగా ఈరోజు సాధారణ ద్విచక్ర వాహనాన్ని అతి తక్కువ ఖర్చులో విద్యుత్ వాహనంగా మార్చడం ఆనందంగా ఉంది. ఇలాంటి యువకులని ప్రభుత్వం ప్రోత్సహిస్తే మరిన్ని మంచి ఆవిష్కరణలు చేయగలడని అన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తుమ్మేటి ఆకస్మిక మృతి.

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 14) హుజురాబాద్. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు తుమ్మెటీ సమ్మిరెడ్డికి శుక్రవారం అర్ధరాత్రి గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. తమ్మి రెడ్డికి అర్ధరాత్రి ఒక గంటకు గుండెపోటు రావడంతో వారి కుటుంబ సభ్యులు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి తీసుకు వచ్చారు.వైద్యులు పరీక్షించి వైద్యం చేస్తుండగానే చికిత్స పొందుతూ మృతి చెందారు. తుమ్మేటి సమ్మిరెడ్డి చదువుకునే సమయంలోనే ఎన్ ఎస్ యుఐ విద్యార్థి నాయకుడిగా కొనసాగారు. మాజీ పి.సి.సి కార్యదర్శిగా,కాంగ్రెస్ మీడియా సెల్ ఇంఛార్జిగా, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గా తుమ్మెటి సమ్మిరెడ్డి సేవలందించారు.దివంగత మాజీ కేంద్ర, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన ఎం సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్) శిష్యుడిగా రాజకీయ అరంగేట్రం చేసి కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు అలంకరించారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుకుగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్న సమ్మిరెడ్డి అనుకోకుండా అర్ధరాత్రి ఒక్కసారిగా గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులనే కాక అతని అభిమానులను పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

**తుమ్మేటి మృతి పట్ల మంత్రి పొన్నం,పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ల సంతాపం..**

నా మిత్రుడు,సహచర NSUI నాయకుడు,జమ్మికుంట



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మెటీ సమ్మిరెడ్డి రాత్రి జమ్మికుంటలో ఆకస్మికంగా మృతి నన్ను తీవ్ర ధిగ్భ్రాంతికి గురి చేసిందని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపంను తెలియ చేస్తూ వారి కుటుంబముకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నా అని అన్నారు.అలాగే తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి పట్ల హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14: మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్,టేరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్, సుశ్రుత ఫౌండేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు గార్ల మండలం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఇల్లందు నియోజకవర్గ గార్ల మండలం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఎదురుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేశారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 650 మందికి పైగా రోగులు తమ తమ సమస్యలను డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్న జనరల్ ఫిజీషియన్ ,ఎంఎస్ సర్జికల్ ,పీడియాట్రిక్, డెంటల్,కంటి,చర్మ,ఆర్థోపెడిక్,ఆయూష్,మహిళ,పిల్లల మరియు సుఖ వ్యాదులు సమస్యలను చూపించుకోన్నా వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ వారు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినంతరం వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స,ఉచిత పరీక్షలు నిర్వహించుట, ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోపెద్ద ప్రజలు సంఖ్యలో హాజరయి,వారి




యొక్క సమస్యల నివారణ కోసం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవ ట్రస్ట్,టేరాడేటా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో టీబీ ఉన్న రోగులకు ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్స్,గత కొద్ది రోజుల వర్షాలు,వరదలకి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకి,వరద బాధితులకి, 250 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ రోయూర్రు సురేష్,డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, పిఎసియస్ ఛైర్మన్ దుర్గ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాములు, డిఎంహెచ్ఓ మురళీధర్, డాక్టర్ కవిత, సుశ్రుత పౌండేషన్ డాక్టర్ రవిందర్, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ కరుణాకర్, టేరాడేటా గణేష్, జనహిత చారిట్రబుల్ ట్రస్ట్ ఎస్ ఎన్ మూర్తి, డా.జ్యోతి, బొబ్బిలి శెట్టి రామకృష్ణ, డాక్టర్ జాటోత్ వేణు, డాక్టర్ రమేష్, డాక్టర్ నాగరాజు, దారావత్ బాలు, డాక్టర్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆశ, ఏఎన్ఎం నర్సులు,గార్ల మండల నాయకులు, ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కంచిరావుపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

జనసముద్రం సెప్టెంబర్ 14 పెబ్బేర్ టౌన్ కంచిరావుపల్లి గ్రామంలో DR.BR. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షుడు జిల్లెల చిన్న రెడ్డి, అంబేద్కర్ పూలమాల వేసి ఆవిష్కరణ చేసారు, అంబేద్కర్ విగ్రహ ధాత పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి (శ్రీ బుసమేత చెన్నకేశవ స్వామీ దేవస్థాన ధర్మ కర్త. కంచిరావుపల్లి గ్రామఅంబేద్కర్యుజనసంఘం సభ్యులు ధన్యవాదములు తెలుపుతూ, ఎలాంటి కల్మషం లేని మనిషి మాకు విగ్రహ ధాత కావడం మాకు ఏతో సంతషంగా ఉంది, మాలాంటి యువతకు ఆదర్శం ప్రాయుడు పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డిఅన్ని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షుడు జిల్లెల చిన్న రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచం మేధావి, భారతదేశ రాజ్యాగం రచించిన మహెూనేత, ఇప్పటి కూడా ప్రచాంచ దేశంలో ఎక్కడ లేని ఇండియా డెమోక్రసీ మన భారతదేశంలో ఉంది రూపొందించారు డా.బిఆర్. అంబెడ్కర్, కేవలం మహనీయుల విగ్రహలు పెట్టడమే కాదు, ఆయన కోరుకున్న విదంగా యువత అయన ఆశయాలను



నెరవేర్చాలి, మంచి మార్గంలో వేలాలి, భారతదేశంలో ప్రతి ఒక్కరికి కూడా ఒట్టు హక్కు కల్పించారు, భారతదేశం కావలిసిన నాయకులను ఏనుకునే హక్కు మనకు ఇచ్చారు అన్ని అన్నారు.

## వెళ్లిరావయ్య అంటూ గణపయ్యకు వీడ్కోలు



. సెప్టెంబర్ 14 (జనసముద్రంన్యూస్ చింతపల్లి ) చింతపల్లి మండలం పరిధిలోని కుర్మేడు గేటు వద్ద శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శనివారం రోజు పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోలాటం ప్రదర్శన నిర్వహించారు. ఆ తరువాత ఘనంగా వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నవరాత్రులు పూజలు అందుకున్న స్వామి వారి పెద్ద లడ్డును గండేటి రమేష్ 60 వేల 16 రూపాయలకు దక్కించుకోగా చిన్న లడ్డును చిక్కొండ భాస్కర్ 25 వేల16 రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. అదేవిధంగా లక్ష్మీ అమ్మవారి కలశాన్ని 50 వేల 16 రూపాయలకు దండేటికార్ నరేష్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలంను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం చేతుల మీదుగా పెద్ద లడ్డూను చిన్న లడ్డును కలశాన్ని గ్రహీతలకు అందజేశారు. అనంతరం గణనాథుని ఘనంగా నిమజ్జనం నిమిత్తం కోలాటాల నృత్య ప్రదర్శనలతో తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊప్పు శ్రీశైలం, మరియు శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దండేటికార్ నరేష్, చిక్కొండ సాయిరాం, గండేటి రమేష్ ,అనంతుల నాగరాజుగౌడ్, చిక్కొండ భాస్కర్ , చిక్కండ రాజు, శిరమోని జంగాయ్య, వంశీకృష్ణ , రమేష్ గౌడ్, కేతావత్ కిషన్, వంశీ, రూప్ సింగ్ , బుర్రి యాదయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

ఆదివారం15 సెప్టెంబర్,2024

# అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు అంబేద్కర్ అందరివాడు ఆయన ఆలోచనలే భవిష్యత్ మార్గాలకు పునాదులు

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సెప్టెంబర్ 14,జనసముద్రం న్యూస్
పెబ్బేరు మండలం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరం పాటించి సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళి అందుతుందని ప్రతి ఒక్కరం ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ు పేర్కొన్నారు పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు



ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన కోలాటం ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఆయన ఆలోచనల కార్యాచరణమే మన భవిష్యత్ తరాలకు పునాదులు అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామాల్లో మహానుభావుల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం వారి ఆశయాల సాధన కోసం కట్టుబడి ఉన్నామని సూచించడమే అవుతుందని మనం ప్రతి ఒక్కరం మహానుభావుల ఆశయాల సాధనకోసంపాటుపడాలనిఎమ్మెల్యే పిలుపునిచ్చారు అంబేద్కర్ విగ్రహం వద్ద తాను హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులుశ్రీనివాస్గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్ నాగరాజు కోటి శ్యాము మండల నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ భాను ప్రకాష్ రెడ్డి కంచరపల్లి గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కంచిరావుపల్లి తండాను అభివృద్ధి పరుస్తా అక్టోబర్ నుంచి తండాలోనే రేషన్ బియ్యం పంపిణీకి ఎమ్మెల్యే ఆదేశాలు

జనసముద్రం సెప్టెంబర్ 14 పెబ్బేర్ టౌన్, మండలం కంచిరావుపల్లి తండాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని అక్టోబర్ నెల నుంచి గ్రామంలోని రేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటారని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారు పేర్కొన్నారు కంచిరావుపల్లి తండాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు.

ఈ సందర్భంగా తండావాసులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తండాకు ప్రధానంగా ఉన్న రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇప్పటికే మూడు కోట్ల రూపాయలను రోడ్డు నిర్మాణానికి కేటాయించి ఉందని ఆయన పేర్కొన్నారు.

తండాకు సమస్యగా మారిన సాగునీటి సమస్య పరిష్కారానికి కావలసిన కెనాల్ ను అభివృద్ధి



పరుస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు తండాలో నిర్మించుకునే ఆలయానికి తనవంతు సహకారం అందిస్తానని తండావాసులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు రుణమాఫీ, ఫించన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మొదటి ప్రాధాన్యత కింద తండా వాసులకు ప్రతి ఒక్కరికీ అందజేస్తా మని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ నాయకులు భాస్కర్ నాగరాజు కోటి శ్యాము



మండల నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ భాను ప్రకాష్ రెడ్డి కంచరపల్లి గ్రామ పెద్దలుమండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి కి ఘన నివాళులు



దొనకొండ సెప్టెంబర్ 14 జనసముద్రం : స్థానిక మండల కేంద్రంలో శనివారం సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి. అంజయ్య ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 ఆగస్టు 1952 మద్రాస్ (ప్రస్తుతం చెన్నై) లో తెలుగు కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు కార్పొరేషన్ లో ఇంజనీరుగా పనిచేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి, ఈయన మేనమామ మోహన కంద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం సిపిఎం లో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం కలవారిని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేసిన నేత అని తెలిపారు. దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన మేధావిగా పేరుగాంచిన గొప్ప నేతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుందుర్తి అనిల్, కర్ణ కృష్ణ, ఎర్రగుంట్ల నాథన్, ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహానదాన కార్యక్రమం నిర్వహించిన యంగ్ స్టార్స్ యూత్



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14
మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామం హేమలతండ నందు మహానదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా
గూగుల్లో బాబూలాల్ వారి సతీమణి సునీత మాజీ ఎంపీపీ జై శ్రీ శంకర్ వారి సోదరులు సంతు అలాగే యంగ్ స్టార్ యూత్ కమిటీ సభ్యులు గూగుల్ కుమార్ శ్రీకాంత్ సురేష్ లకవత్ శివ గూగుల్ రమేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది




## పౌష్టికాహారముతోనే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



దొనకొండ సెప్టెంబర్ 14 జనసముద్రం న్యూస్
మండల కేంద్రంలోని బేతాలపురంలో శనివారం పౌష్టికార మాస ఉత్సవాల భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి గా తీసుకోవాలి పౌష్టికాహారం తీసుకురావడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. రాగులు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. అటువంటి పౌష్టికాహారమును ఆహారంలో తీసుకోవడం వల్ల రక్తహీనత పౌష్టికాహార లోపాన్ని నిరోధించవచ్చు అని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు లాంటివి మెత్తగా చేసి పిల్లలకు పెట్టడం ద్వారా ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి. ఝాన్సీ, ఈ. మేరీ, ఆయా నాగేంద్ర గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



సెప్టెంబర్ 14
(జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండలం కిష్టరాయినిపల్లి గ్రామంలోవినాయకచవితిసందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలోఒక యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందగా ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది....శనివారం పండుగ ఉత్సహంలో ఉన్న ఆ యువకుడు గణేష్ మండపంలో లైట్ బిగిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు ... కిష్టరాయినిపల్లి గ్రామానికి చెందిన కారింగ్ రామచంద్రం -లక్ష్మమ్మ పెద్ద కుమారుడు కారింగ్ వర్ధన్ గౌడ్ (21) హైదరాబాద్ లో బి టెక్ చదువుతు సెలవుల నిమిత్తం గ్రామానికి వచ్చాడు వినాయక చవితి సందర్భం గాగ్రామంలోఏర్పాటుచేసినవినాయకమండపంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు..
ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి...
కుటుంబంలో తీరని విషాదం నింపింది. తమ కళ్ళముందే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.

# ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు



సెప్టెంబర్ 14 (జనసముద్రం న్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభ్యంతరాల ఓటర్ లిస్టులో అనేక సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జగదీష్ యాదవ్ తన అభిప్రాయాన్ని మండల విలేకరుల సమావేశంలో తెలియజేశారు వారు మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం చనిపోయిన వారి ఓట్లు ఇంకా తీసివేయలేదని అన్నారు స్థానికంగా గ్రామంలో నివాసం లేని వారికి కూడా ఓట్లు ఉన్నాయని తెలిపారు ఒక్కొక్కరికి రెండేసి ఓట్లు ప్రచురణ జరిగిందని అన్నారు ఈ మేరకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొందించడానికి గ్రామపంచాయతీ బృందంతో సమావేశమై ఇంటింటికి ఓట్ల సర్వే చేస్తూ నిజమైన నిర్ధారణ చేసి నకిలీ ఓట్లను తొలగించాలన్నారు

# గణేష్ మండపాలని సందర్శించిన బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 14:
సంతోష్ మా కాలనీ, హనుమాన్ నగర్,ఆండాల్ నగర్ భరత్ నగర్,ప్రగతి నగర్ విఘ్నేశ్వర కాలనీ శంకరయ్య కాలనీ ఆర్కే హెచ్ కాలనీ నేరేడ్మెట్ పి వి సూర్య నగర్ లోని వివిధ గణేష్ మండపాలని సందర్శించి మల్కాజిగిరి బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ ఆయన మాట్లాడుతూ
గణేష్ ఉత్సవాలు ఘనంగా భక్తి శ్రద్దలతో గణనాధుని పూజించి నిమజ్జనం చేసేవరకు నిత్యం పూజలు నిర్వహించాలని.ఆ గణనాథుడు ప్రజలందరిని సుఖ సంతోషాలతో చల్లగా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు.
ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

జనసముద్రం న్యూస్ బాన్సువాడ
సెప్టెంబర్ 14
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ పోచారం శుభాకాంక్షలు తెలిపారు.
అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాలను చూడడానికి నూతనంగా నియమించబడిన భారత కాంగ్రెస్ కమిటి కార్యదర్శులు పి. సి.విష్ణునాథ్ ( కేరళ ఎంఎల్ఏ), పి విశ్వనాథన్ ( తమిళనాడు కాంచీపురం ఎంపీ) కూడా శాలువాతోసత్కరించిన పోచారం ,పోచారం శుభాకాంక్షలు



తెలియజేసిన కార్యదర్శులు నిజామాబాద్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పోచారం పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు



జనసముద్రం న్యూస్(సెప్టెంబర్ 14)
కరీంనగర్.
కరీంనగర్ లో సోమవారం రోజు జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా జరిగే శోభయాత్ర రూట్ లు నిమజ్జన కేంద్రాలైన మానకొండూరు చెరువు,కొత్తపల్లి చెరువు,చింతకుంట కెనాల్ ల వద్ద

**- గణేష్ శోభాయాత్ర లో డీజేల వినియోగం,బాణాసంచా వాడకం పై నిషేధం....**

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్...**

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తుతోపాటు, పోలీసుపరంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా గణేష్ శోభాయాత్రలో డీజేల వినియోగంతోపాటు బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించామన్నారు.
అదేవిధంగా నిమజ్జనం కొరకు నిర్వహించే శోభాయాత్రలో పాల్గొనే భక్తులు ఎటువంటి ఆయుధాల ప్రదర్శన, ఇతరులను గాయపరిచే వస్తువులు కలిగివుండరాదని, విద్వేషపూరిత నినాదాలు, ప్రసంగాలు చేయడం లేదా పాటల వినియోగం వంటి చర్యలకు పాల్పడరాదని తెలిపారు.ఇట్టి నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలంతా భక్తి శ్రద్దలతో, మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలోనిమ్మజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని సూచించారు.

# మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేత



సెప్టెంబర్ 14 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆద్వర్యంలో మహాలక్ష్మి పథకం లో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ ధ్రువపత్రాలను చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు గ్రామ ప్రజల తో కలిసి అందజేసే కార్యక్రమంలో పాల్గొన్న కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ జైహింద్, మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు,ఏకుల జంగయ్య,గునిగంటి కృష్ణయ్య,గోరటి యాదయ్య, కొప్పుల రాములు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram